ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 548

122275

***

Telephone: 4343

బృందావన్ విలాస్
(బ్రాహ్మణబోజన హోటల్)
బీసెంట్ రోడ్, విజయవాడ—2. ఫోన్ : 4969
ప్రాజ్ఞులకు, యోగ్యులకు స్వాగతం ! సుస్వాగతం !!
రుచికి, శుచికి, ఆరోగ్యానికి బృందావన్ విలాస్ దోమలమోత, నల్లుల బాధ లేకుండా తగినరీతిగా తరగతివారిగా నెలకొల్పబడినది. చక్కటి వైటింగు హాలులు, చల్లని పంకాలు, తెల్లని గ్లాసులతో విందునకు వసదుగా నెలకొల్పబడినది బృందావన్ విలాస్. తీయని పెరుగుకు కమ్మని సాంబారు, మధురమైన రసం, బలమైన కాయ, అకుకూరలతో నిత్యము తృప్తికరమైన భోజనమునకు బృందావన్ విలాస్. మరియాదిన్నలకు మా వ్రతే కత. గోనుగుంట కృష్ణమూర్తి, ప్రొప్రయిటర్.
(ప్రతి శనివారం స్పెషల్ భోజనం)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఓటింగ్‌కు పెళ్ళికొడుకుల ఆదుర్దా

రాజకోట్, ఫిబ్రవరి 16— వివాహం చేసుకుని అప్పుడే తిరిగి వచ్చిన ముగ్గురు పెళ్ళి కొడుకులు నిన్న కొద్దిసేపు తమ భార్యల విషయం మరచిపోయి పెళ్ళి దుస్తులలోనే ఓటు వేయడానికి ఆదుర్దాగా వెళ్ళిన సంఘటన గుజరాత్‌లోని ఒక గ్రామంలో జరిగింది గధదా నియోజకవర్గంలోని లింబ్డా గ్రామంలో నిన్న పోలింగ్ జరిగింది. కొద్దిసేపు ఆలస్యం తీర్చుకొన్నాక పోలింగ్‌కు వెళ్ళవచ్చునని పెద్దలు చెప్పినా వినకుండా ఈ ముగ్గురు పెళ్ళికొడుకులు ఆదుర్దాగా వెళ్ళి తమ ఓట్లను వేసి వచ్చారు.

సంపుటి 7 :: సంచిక 226 | విజయవాడ, ఫిబ్రవరి 17, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

రాష్ట్రంలో మరి 61 అసెంబ్లీ స్థానాలలో రేపే పోలింగ్

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, అయిదుగురు మంత్రుల పోటీ

విశాఖపట్నంనుంచి శ్రీ విశ్వనాథం, పామర్రునుంచి శ్రీ పట్టాభిరామారావు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16—

ఈ నెల 18వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న రెండవ దఫా పోలింగ్‌లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మరి అయిదుగురు మంత్రులు, ఇంకా పలువురు ముఖ్యులు ఓటర్ల తీర్పును ఎదుర్కొన నున్నారు.

18వ తేదీన రాష్ట్రంలోని 20 జిల్లాలలో 11 జిల్లాలకు చెందిన 61 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగనున్నది. అనాడు పాల్గొనే ఓటర్ల సంఖ్య 44,70,768

ఈ 61 నియోజకవర్గాలలోను 282 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

18వ తేదీనే ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలలో పూర్తిగాను, మరి నాలుగు పార్లమెంటరీ నియోజకవర్గాలలో పాక్షికంగాను పోలింగ్ జరుగుతుంది.

47 మంది అభ్యర్థులు పోటీలోవున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్న నర్సరావుపేట నియోజకవర్గంలోను, మంత్రి శ్రీ పి. వి. జి. రాజు పోటీ చేస్తున్న భీమవరం నియోజకవర్గంలోను మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పోటీ చేస్తున్న తాండూరు నియోజకవర్గంలోను, మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి పోటీ చేస్తున్న కాకినాడ నియోజకవర్గంలోను, మంత్రి శివరామప్రసాద్ పోటీ చేస్తున్న అవనిగడ్డ నియోజకవర్గంలోను మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పోటీ చేస్తున్న ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోను 18 వ తేదీన పోలింగ్ జరుగనున్నది.

మాజీ మంత్రి శ్రీ పట్టాభి రామారావు పోటీ చేస్తున్న పామర్రు నియోజకవర్గంలోను, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. లక్ష్మణదాసు పోటీలో వున్న పొందూరు నియోజకవర్గంలోను, శ్రీ తెన్నేటి విశ్వనాథం పోటీ చేస్తున్న విశాఖపట్నం నియోజకవర్గంలోను కూడా 18 వ తేదీనే పోలింగ్ జరగనున్నది.

అతిరథపక్షం అభ్యర్థి శ్రీ భట్టం శ్రీరామమూర్తి విజయనగరం నియోజకవర్గంలో జనసంఘం అభ్యర్థి శ్రీ బొబ్బిలిరెడ్డి రామారావు పోటీచేస్తున్నారు.

పయోధ్య వర్గానికి చెందిన శ్రీ నన్నపనేని వెంకటావుతో శ్రీ యడ్లపాటి వెంకట్రావు పోటీచేస్తున్నారు.

శృంగవరపుకోట నియోజకవర్గం నుంచి కాంగ్రెసు టిక్కట్టుపై పోటీ చేస్తున్న సయోధ్యవర్గం అభ్యర్థి శ్రీ కె. వి. ఎస్. రామనాథరాజుకు ప్రత్యర్థిగా అధికారవర్గానికి చెందిన శ్రీ కోళ్ళ అప్పలనాయుడు ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

బొబ్బిలి నియోజకవర్గం నుంచి శ్రీ ఎస్.ఆర్.కె. రంగారావు బొబ్బిలి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ టి. లక్ష్మణ నాయుడు పోటీ చేస్తున్నారు. వీరిద్దరి మధ్య ముఖాముఖి పోటీ జరుగుతున్నది.

లక్కెట్టిపేట నియోజకవర్గానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు మాజీ చైర్మన్ శ్రీ జె. వి. నరసింగరావు పోటీచేస్తున్నారు. ఈయనకు బలమైన ప్రత్యర్థిగా శ్రీ రత్నాకరరావు (ఇండిపెండెంటు) పోటీచేస్తున్నారు. మరి ఇద్దరు అభ్యర్థులుకూడా ఈ నియోజకవర్గంలో శ్రీ నరసింగరావును ఓడించాలని ప్రయత్నిస్తున్నారు.

రాష్ట్ర ఐ.ఎన్. టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ జి. పండితరెడ్డి పోటీ చేస్తున్న నిర్మల్ నియోజకవర్గం, మరొక ఐ. ఎన్. టి. యు. సి. నాయకుడు శ్రీ కోదాటి రాజమల్లు పోటీ చేస్తున్న చిన్నూరు నియోజకవర్గానికి కూడా రెండవ రోజున పోలింగ్ జరుగుతున్నది

నిర్మల్ నియోజకవర్గానికి అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. నరసారెడ్డి పోటీ చేస్తున్నారు.

మరొక—అధికారవర్గ అభ్యర్థి పోటీ చేస్తున్న బందరు నియోజకవర్గానికి కూడా ఎల్లుండి పోలింగ్ జరుగుతుంది.

నిడుమోలు, నరసంపేట, వినుకొండ నియోజకవర్గాలకు కూడా ఎల్లుండి పోలింగ్ జరుగుతుంది.

(మిగతా 4 వ పేజీలో)

"ఛీఛీ! ఇవాళ మీరు ఓట్లు అమ్మకన్నారు. రేపు నన్ను అమ్ముకు టారు ఈ పాడు డబ్బు నాకొద్దు"

ఓటుకోసం పసిపాప ఆదుర్దా

లక్నో, ఫిబ్రవరి 16— నిన్న లక్నో నగరంలో అస్వస్థతవల్ల కదిలలేకుండావున్న డజను మందిపైగా ఓటర్లను స్ట్రెచర్లమీద పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చారు.

ఒక పోలింగ్ కేంద్రం ఆవరణలోనికి డోలీలను తీసుకురావడానికి ప్రిసైడింగ్ ఆఫీసర్ అనుమతించారు.

* * *

నిన్న లక్నోలో ఒక పోలింగ్ కేంద్రంలో ఒక పసిపాపకు ఆమె తల్లికి మధ్య ఒప్పందగాదా ఏర్పడింది.

తల్లి చేతులో వున్న బ్యాలెట్ పత్రం రంగు దానిపై బొమ్మలు చూసి కాబోలు ఆ పత్రాన్ని లాగుకొనడానికి పసిపాప యత్నించగా తల్లి పసిపాపకు అది దక్కకుండా చేయాలని ప్రయత్నించింది.

మొత్తానికి తల్లి ఆ పత్రాన్ని చేతితో గట్టిగా పట్టుకుని ప్రిసైడింగ్ ఆఫీసర్ సహాయంతో బ్యాలెట్ పెట్టెలో ఓటు వేసింది.

* * *

నిన్న లక్నోలో ఒక పోలింగ్ కేంద్రంలో ఒకవ్యక్తి మారుపేరుతో ఓటు చేయడానికి యత్నించాడు. ఈ విషయాన్ని ప్రిసైడింగ్ ఆఫీసర్ కనిపెట్టి అతనిని పట్టుకొనబోయేలోగా ఆ వ్యక్తి పలాయనం చిత్తగించాడు.

* * *

అలహాబాద్, ఫిబ్రవరి 16— నిన్న బర్హ్ నియోజకవర్గంలో ఒక ఓటరు బ్యాలెట్ పత్రంపై ఓటు ముద్రవేసి ఆ పత్రాన్ని అక్కడ టేబిల్‌పైనే వుంచి తిరిగివచ్చాడు.

కాని వెంటనే ప్రిసైడింగ్ ఆఫీసర్ అది తెలుసుకొని అతనికి విధానాన్ని వివరించి చెప్పి ఆ ప్రకారం ఓటువేయించాడు.

నవంబర్ 7 న ఢిల్లీలో జరిగిన సంఘటనలు జగద్గురు ఆరోపణ

బొంబాయి, ఫిబ్రవరి 16— గోవధ నిషేధం సమస్యపై పార్లమెంట్ భవనం ముందు నవంబర్ 7వ తేదీన సాధువులు జరిపిన ప్రదర్శన సందర్భంలో అల్లర్లుజరగడానికి కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్యాఘోష్‌లే కారకులని పూరీజగద్గురు శంకరాచార్యనేరుగాఆరోపించారు.

అయన ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ కాంగ్రెసు నాయకులిద్దరూ పైన ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ మధు లిమాయే లోగడ చేసిన ఆరోపణను జ్ఞప్తికి తెస్తూ "ఆ ఆరోపణలు నిజమని దర్యాప్తువల్ల స్పష్టమైనవి" అని శంకరాచార్య అన్నారు.

ఏడవ తేదీన పోలీసు కాల్పులకు దారితీసిన సంఘటనలు జరగడానికి ప్రభుత్వం "కవ్వింపు" చర్యలే కారణమని కూడా ఆయన అన్నారు.

అక్కడ ఎట్టి విజయం పరిస్థితులు ఏర్పడకపోయినా పోలీసులు కాల్పులు జరిపారని తాను దర్యాప్తు జరపగా తెలియవచ్చినదని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో తొలిఘట్టం పోలింగ్ ప్రారంభం

భోపాల్, ఫిబ్రవరి —16

మధ్యప్రదేశ్‌లోని 55 అసెంబ్లీ నియోజకవర్గాలలో నేటి ఉదయం పోలింగ్ ప్రారంభమైంది.

ఇవాళ పోలింగ్ ఎక్కువగా కొండ ప్రాంతాలలోను, అటవీ ప్రాంతాలలోను జరుగుతున్నది. నేటి పోలింగుకు 40 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ జరిగే ప్రాంతాలలో సాయుధ పోలీసులు హోంగార్డుల సహాయంతో కాపలా కాస్తున్నారు.

బందిపోటుదొంగలకు కేంద్రమైన చంబల్ ప్రాంతంలోను, బస్తర్ జిల్లాలో కూడా పోలింగ్ జరుగుతున్నది. ఆ ప్రాంతాలకు పోలింగ్ అధికారులు సాయుధ దళంతో వెళ్ళారు.

నేడు దేశంలో పోలింగ్ జరుగుతున్నది మధ్యప్రదేశ్‌లో మాత్రమే. ఇక్కడ మూడు దఫాలుగా పోలింగ్ జరుగుతుంది మధ్యప్రదేశ్‌లో చివరిఘట్ట పోలింగ్ ఫిబ్రవరి 20వ తేదీన జరుగుతుంది.

నల్గురు మధ్యప్రదేశ్ మంత్రులు, కేంద్ర ఉపమంత్రి పోటీచేస్తున్నియోజకవర్గాలలో కూడా నేడే పోలింగ్ జరుగుతున్నది.

నేడు పోలింగ్ జరిగే రాష్ట్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 — రేపుఅస్సాం బీహార్, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో పోలింగ్ జరుగుతుంది.

అస్సాంలో 68, బీహారులో 79, మధ్యప్రదేశ్‌లో 97, ఉత్తర ప్రదేశ్‌లో 105 అసెంబ్లీ నియోజకవర్గాలలోను. వాటికి సంబంధించిన పార్లమెంటరీ నియోజకవర్గాలలోను వోటింగ్ జరుగుతుంది.

మధ్యాహ్నంవరకు ఒక్క ఓటు పడని పోలింగ్ కేంద్రం

బికనీర్, ఫిబ్రవరి 16—

బికనీర్‌జిల్లా లూన్‌కరాన్‌సర్ నియోజకవర్గంలోని మోతిఘర్ పోలింగ్ కేంద్రానికి నిన్న మధ్యాహ్నం వరకు ఒక్క ఓటరు కూడా రాలేదు.

మొత్తం గ్రామమంతా ఒక వివాహం హడావిడిలో వున్నందున ఇలా జరిగింది.

పోలింగ్ వింతలు - విశేషాలు

అభ్యర్థులపై ఓటర్ల ఆగ్రహం

పాట్నా, ఫిబ్రవరి 16— బీహారు ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ నిన్న ఉదయం తాము పోటీ చేస్తున్న పాట్నా పశ్చిమం నియోజకవర్గంలో ఓటువేశారు.

కోఆపరేటివ్ మార్కెటింగ్ యూనియన్ పోలింగ్ స్టేషన్ వద్దనున్న పోలింగ్ కేంద్రంలో ఆయన తమ ఓటు వేశారు.

* * *

మద్రాసు పరిశుభ్రతాశాఖ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు వేయడానికి వచ్చిన ఒక యువతి అభ్యర్థుల తరపు ఏజంట్ల ఒత్తిడిని భరింపలేక విసుగుపుట్టి తన ఓటు వేయకుండానే ఇంటికి వెళ్ళిపోయింది.

పెరంబూరులో ఒక ఇంటికి ఇలా బోర్డు కట్టబడివున్నది :

"మా యింటిలో మూడు ఓట్లు వున్నవి. కాని మేము ఎవరికీ ఓటు వేయబోవడం లేదు. కనుక మమ్మల్ని బాధ పెట్టవద్దు.

ఎన్నికల బహిష్కరణ

సూరతి, ఫిబ్రవరి 16— ప్రజల మధ్య తగాదాల కారణంగా నిన్న ఒక గ్రామంలోని ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు.

బ్యాలెట్ పత్రాలకు కుంకుమ

మద్రాసు, ఫిబ్రవరి 16— ఉత్తరఆర్కాట్ జిల్లా అంబూరు అసెంబ్లీ నియోజకవర్గంలో నిన్న కొందరు స్త్రీలు తమ బ్యాలెట్ పత్రాలకు కుంకుమ పూశారు.

అదేజిల్లాలోని వండివాష్‌లో ఒక ఓటరు నలుగురు అభ్యర్థుల గుర్తులపైన ఓటు ముద్రవేసి ఆ బ్యాలెట్ పత్రాన్ని ప్రిసైడింగ్ ఆఫీసరుకు ఎంపారు.

కోవెర్‌పట్టి నియోజకవర్గంలో తిరుమలపురం పోలింగ్ కేంద్రంలో ఒక మహిళ ఓటు వేసిన వెంటనే అక్కడే ప్రసవించింది.

ఆ కేంద్రంలోనే నలుగురు అంధులు కూడా ఓటు వేశారు.

పరూరులో పోలింగ్ కేంద్రంనుంచి బయటకురాకనే ఇద్దరు స్త్రీలు తగవులాడుకొనడం చూసినందుకని పోలీసులు అడిగారు.

వారిలో ఒక మహిళ పోలీసులకు సమాధానమిస్తూ తాము ఇరుగుపొరుగువారమని, తాను ఒక అభ్యర్థికి ఓటుచేయాలని పదే పదే కోరినా తన స్నేహితురాలు అలా చేయలేదని చెప్పింది.

ఓటర్ల ఆగ్రహం

లక్నో, ఫిబ్రవరి 16— ఓటు వేయడం పూర్తి అయిన తర్వాత తమవద్ద అభ్యర్థులు చూపిన అనాదరణ ఇక్కడ చాలామంది ఓటర్లకు ఆగ్రహం కలిగించింది.

పోలింగ్ కేంద్రాలకు ఈ ఓటర్లను తీసుకురావడానికి అభ్యర్థుల ఏజంట్లు ప్రత్యేకంగా వాహన సౌకర్యాలు ఏర్పాటుచేయగా వారు తిరిగి వెళ్ళడానికి ఏర్పాట్లు లేనందున వారికి కోపం వచ్చింది.

రెండు గంటలలో రెండే ఓట్లు

వారణాసి, ఫిబ్రవరి 16— దక్షియా అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రంలో నిన్న మొదటి రెండు గంటలలోను రెండే ఓట్లు పోల్ అయినవి.

క్యూలలో నిలబడిన అంధులు

బొంబాయి, ఫిబ్రవరి 16— నిన్న ఉల్‌హాస్‌నగర్ పోలింగ్ కేంద్రం వద్ద తమ ఓటు వేయడానికై 17 మంది అంధులు, 24 మంది వికలాంగులు ఎంతో ఓర్పుతో క్యూలలో చాలాసేపు నిలబడ్డారు. ఈ నియోజకవర్గంలోని భివాండీ నియోజకవర్గంలోను కూడా పురుషులకంటె స్త్రీలే హెచ్చు సంఖ్యలో ఓటింగులో పాల్గొన్నారు.

నూటికి 97వంతుల ఓట్లు పోలింగ్

అహమ్మద్‌బాద్, ఫిబ్రవరి 16— భావనగర్ జిల్లా రత్నపూర్ తాలూకాలోని గాయక్వాడ్ గ్రామంలో నూటికి 90 వంతుల మేరకు ఓట్లు పోల్ అయినవి.

(మిగతా 4 వ పేజీలో)

ఏలూరుపార్లమెంటు నియోజకవర్గ ఓటరుమహాశయులకు విజ్ఞప్తి

ఏలూరు,డెందులూరుడింగుడూరు, చింతలపూడి,తాడేపల్లిగూడెం, తణుకు, గోపాలపురం. అసెంబ్లీనియోజకవర్గములలోని ఏలూరుపార్లమెంటు నియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగా నేను పోటీచేస్తున్నట్లు తమందరికీ తెలిసినదే! నానియోజకవర్గములోని షుమారు 600 గ్రామముల అయిదులక్షలమంది ఓటర్లు కాంగ్రెస్‌విజయమును చేకూర్చవలసినదిగా అభ్యర్థిస్తున్నాను.
ఓటరు మహాశయులందరునేనుస్వయంగా దొరినికలసినట్లుగాభావించి తమపూర్తి సహకారమును అందించి 'కాడిజోడెద్దుల' గుర్తుగలచోట ముద్రవేసి కాంగ్రెస్‌అభ్యర్థులందరికి ఘనవిజయము కలుగజేయ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

పోలింగు తేదీ: 21—2—67

కొమ్మారెడ్డి సూర్యనారాయణ



1967 ఫిబ్రవరి 17 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ అష్టమి
అష్టమి : తె॥ 4-54 కృత్తిక : రా॥ 2-32
వర్జ్యం : మ॥ 1-33 నుంచి 3-21 వరకు

• • •

1967 ఫిబ్రవరి 18 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ నవమి
నవమి : తె॥ 5-41 రోహిణి : తె॥ 4.47
వర్జ్యం : రా॥ 7-29 నుంచి 9-11 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

తొలిరోజు పోలింగ్

నాల్గవ జనరల్ ఎన్నికలలో తొలినాటి పోలింగ్ మొత్తంపై ప్రశాంతంగానే సాగింది. ఎనిమిది రాష్ట్రాలలోను, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోను కొన్ని సానాలకు పూర్తిగా, కొన్నిటికి పాక్షికంగా పోలింగ్ జరిగింది.

మొత్తం 25 కోట్ల మంది వోటర్లుండగా, మొదటిరోజున అయిదుకోట్ల మంది ఎన్నికలలో పాల్గొనే అవకాశం లభించింది. వీరిలో అందరు వోటింగ్‌లో పాల్గొనలేదు. నూటికి సుమారు 60నుంచి 75 వంతుల వరకు పోలింగుకు వచ్చినట్టు తొలి అంచనాలు తెలుపుతున్నాయి. ఇండియా వంటి వెనుకబడిన దేశంలో, నిరక్షరాస్యులు ఎక్కువగా వున్న దేశంలో ఇది తక్కువ సంఖ్య కాదు కాని. ఇప్పటికి దేశంలో మూడు జనరల్ ఎన్నికలు జరిగాయి అందువల్ల మనకు ఎన్నికలఅనుభవంకొత్తకాదు కనుక, మరింత అధిక సంఖ్యలో వోటర్లు పోలింగ్‌లో పాల్గొనగలరని ఆశించడానికి వీలున్నది. అయినప్పటికి ఈసారి జనరల్ ఎన్నికలు పూర్వపు మూడుసార్లు ఎన్నిక లంతగా ఉత్సాహం రేకెత్తించలేదనే చెప్పాలి దీనికి కారణాలను ఊహించడం కష్టం. బహుశా జీవన పరిస్థితులు పూర్వంకంటె క్లిష్టంగా తయారవడం, వివిధ రాజకీయ పక్షాల ప్రవర్తన కలిగించిన ఔదాసీన్యం ఇందుకు కారణాలేమో ! చెప్పలేము.

ఏమైనా ఒకటి మాత్రం గమనించదగింది. స్త్రీలు అధిక సంఖ్యలో, పురుషులతో సమానంగా, కొన్ని సందర్భాలలో అంత కంటె హెచ్చుగా పోలింగ్‌లో పాల్గొంటున్నారు ఇది వారిని సమీకరించ గలిగిన వివిధ రాజకీయ పక్షాల ప్రతిభ కావచ్చు; లేదా, మన రాజకీయ వ్యవస్థను తీర్చి దిద్దడంలో తమ పాత్రను తాము నిర్వహించాలనే పట్టుదల కావచ్చు ఏదైనా, ఇది మనలను మనం అభినందించుకోవలసిన విశేషమే

పరొకటి—మొత్తంపై పోలింగ్ ప్రశాంతంగా జరిగడం అక్కడక్కడ చెదురు వాటుగా దుస్సంఘటనలు జరగకపోలేదు. ఇంత పెద్ద దేశంలో, ఇంత భారీ ఎత్తున ఎన్నికలు జరుగుతున్నప్పుడు ఆమాత్రం సంఘటనలు అనివార్యమే కావచ్చు కాని,అవి కూడా జరగకుండా ప్రభుత్వం ఇంకా తగు కట్టు దిట్టాలను చేయవలసి వుంటుంది.

ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు మరి అయిదేళ్ళ వరకు మన దేశ భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి రానున్న అయిదేళ్ళు మన దేశ చరిత్రలో అతి ముఖ్యమైన కాలం. మనదేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరంగా వ్రేళ్ళు పాదుకున్నదో లేదో నిర్ణయించగలదికూడా రానున్న అయిదేళ్ళ కాలమే మనదేశం అభివృద్ధి పథాన పురోగమిస్తుందో, లేక ఏ సమస్యను పరిష్కరించ లేక అరాజకం పాలౌతుందో నిర్ణయ మయే దికూడా రానున్నఅయిదేళ్ళలోనే. ఆ నిర్ణయం సవ్యంగా జరగడం ఈనాటి ఎన్నికలలో ప్రతి వోటరు తన వోటు శక్తిని గుర్తించి విజ్ఞతతో దాన్ని ఉపయోగించడంపైనే ఆధారపడివుంది.

టిబెట్ పరిస్థితి

చైనా కబంధ హస్తాల నుంచి టిబెట్ విముక్తం కానున్నదా ? రాజధాని లాసా నగరం మావో వ్యతిరేకుల హస్తగత మైందన్న వార్తతో ఈ ప్రశ్న ఎవరికైనా స్ఫురిస్తుంది గాని, ప్రస్తుతానికి టిబెట్ విమోచనకు దారి తీయగల పరిణామా లింకా సుదూరంలో వున్నాయనే చెప్పాలి

లాసా నగరం మావో వ్యతిరేకి అయిన జనరల్ చాంగ్ కో హ్వా చేజిక్కించుకున్నట్టు వార్తలు తెలుపుతున్నాయి అంతకు ముందే లాసా నగరానికి సైన్యాన్ని, సామగ్రిని పీకింగ్‌నుంచి పంపించడానికి వీలైన రోడ్లు అతడు స్వాధీన పరచుకున్నాడట. మొత్తంపై లాసాతో ఇతర ప్రదేశాలకు సంబంధాలు తెగిపోయాయి.

జనరల్ చాంగ్ టిబెట్ లోని చైనీస్ సైన్యానికి అధిపతి, స్థానికంగా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి.అతడు లియు షావ్‌చీ వర్గానికి చెందిన వాడై వుండాలి లేదా, టిబెట్ పై వేరే ఆశలు పెట్టుకున్న వాడైనా అయివుండాలి ఏమైనా, అతడు చైనా మనిషే కాని, స్థానికుడు కాడు లాసా గాని, టిబెట్ గాని అతని హస్తగత మైనంత మాత్రాన టిబెట్ విమోచనం జరుగు తుందని ఆశించడానికి వీలు లేదు

అయినా,టిబెట్ చైనా ఆధిపత్యం కిందికి పోయినప్పటి నుంచి,అక్కడ కొంత తీవ్రస్థాయిలోనో, మంద స్థాయిలోనో విమోచనోద్యమం కొనసాగుతూనే వున్నది చారిత్రకంగా టిబెట్ చైనా చక్రవర్తుల నామ మాత్రపు ఏలుబడి క్రింద వున్న ప్రాంతమే కావచ్చు కాని, అది మొదటి నుంచి యథార్థమైన స్వాతంత్ర్యాన్ని, స్వయం పరిపాలనను అనుభవిస్తూనే వచ్చింది చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు టిబెట్‌లో ప్రవేశించి నప్పుడు కూడా దాని స్వయం పరిపాలనాధికారాన్ని మన్నిస్తామని హామీ ఇచ్చి మరీ స్వాధీనం చేసుకున్నాయి ఈ హామీని అప్పటిలో ఇండియా కూడా విశ్వసించడం చేతనే చైనీస్ సార్వభౌమత్వాన్ని పెద్దగా వ్యతిరేకించకుండా అంగీకరించడం జరిగింది.

కాని, తీరా టిబెట్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత కమ్యూనిస్టులు దాని స్వాతంత్ర్యాన్ని అంచెలవారీగా, ఒక నిర్ణీత పథకం ప్రకారం హరించడం ప్రారంభించారు సంస్కరణల పేరుతో టిబెటన్ ప్రాచీన సంస్కృతిని, ఆచార వ్యవహారాలను, మతస్వేచ్ఛను కాలరాచివేశారు దలైలామాను దేశంనుంచి తరిమివేశారు పంచెన్ లామాను పదభ్రష్టుని చేశారు.

టిబెట్‌ను ఆక్రమించుకొనడంలో కమ్యూనిస్టు చైనా దురుద్దేశం 1962 నాటికి గాని మనకు పూర్తిగా అవగతం కాలేదు; దాని సామ్రాజ్య విస్తరణ కాంక్ష టిబెట్‌ను దాటి మన హిమాలయపు సరిహద్దుల క్రిందికి ప్రసరించిందని అప్పటికి గాని మనకు తెలియరాలేదు. ఈ నాడు టిబెట్ కమ్యూనిస్టు చైనాకు దురాక్రమణకు ఉద్దేశించిన సైనిక స్థావరంగా వినియోగపడుతున్నది

అయినా, టిబెట్ ప్రజల స్వాతంత్ర్య వాంఛాజ్యోతి ఆరిపోలేదు మినుకు మినుకుమంటూ నైనా అది వెలుగుతూనే వుంది. టిబెట్‌పై పీకింగ్ ప్రభుత్వం పన్నిన ఉచ్చు సడలిపోవడం వల్ల ప్రజల విమోచనోద్యమం ఏవిధంగానైనా బలపడితే అది మనం సంతోషించ దగిందే. లాసా మావో వ్యతిరేకుల హస్తగతం కావడం ఈ పరిణామానికి దారి తీస్తుందా ?

దైవాధీనం అభ్యర్థులు

మధ్యప్రదేశ్‌లో ఇద్దరు అభ్యర్థులు దేవుళ్ళకు పెద్ద చిక్కే తెచ్చి పెట్టారు. ఇద్దరూ తమ తమ ఇష్ట దైవాల మీద భారం వేసి ఒకరితో ఒకరు పోటీ చేస్తున్నారు.

ఒకాయన రెండు వారాల నుంచి తన గదిలో తలుపులు బిడాయించుకుని కూర్చుని, ప్రార్థనలతో హోరెత్తించేస్తున్నాడట. రెండవ అభ్యర్థి తనను పోటీ చేయవలసిందిగా శ్రీ కృష్ణుడే స్వయంగా ఆదేశించినట్టు ప్రచారం సాగిస్తున్నాడట.

ఇద్దరి దేవుడు శ్రీకృష్ణుడే అయితే, ఏ భక్తుడిని గెలిపించడ మనేది ఆయనకు పెద్ద సమస్య. ఏ ఒకరిని గెలిపించినా రెండవవాడికి అపకారం జరుగుతుంది. ఇద్దరినీ గెలిపించడం దేవుడికైనా అసాధ్యమే అందువల్ల ఇద్దరినీ ఓడగొట్టక తప్పదేమో ! ఆ నియోజకవర్గంలో మరి నలుగురు పోటీ చేస్తున్నారట

ఇలా కాక, ఇద్దరి దేవుళ్ళు వేర్వేరైనా చిక్కే. దేవలోకంలో ముందుగా వారిద్దరు తేల్చుకుని, ఆ తర్వాత భూలోకంలో ఈ అభ్యర్థుల సమస్య పరిష్కరించాలి. దేవుళ్ళిద్దరికి రాజీ కుదరకపోతే, దివినుంచి భువికి దిగివచ్చి, ఎవరి అభ్యర్థి తరపున వారు ప్రచారం చేయాలి.

ఏమైనా, అలవైకుంఠపురంలోనో, కైలాస సానువులమీదనో తమ తమ భార్యలతో లీలా విలాస వినోదాలలో తమ మానాన తాము హాయిగా కాలక్షేపం చేస్తున్న దేవుళ్ళకు ఈ సువిశాల భూ ప్రపంచంలో, ఇండియాలో, ఒక మారుమూల నియోజకవర్గంలో జనరల్ ఎన్నికలు పెద్ద సమస్యనే తెచ్చి పెట్టాయి.కాని మనదేశంలో కనీసం అయిదేళ్ళ కొక్కసారైనా ప్రజలు వోటర్లుగా మారి, తమ మాట నెగ్గించుకునే అవకాశాన్ని జనరల్ ఎన్నికలు కల్పిస్తున్నాయి కనుక, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో దేవతలు జోక్యం చేసుకోకుండా వుంటేనే బాగుండును !

కొత్తనాయకత్వం: కొత్త బాధ్యతలు

కేంద్రంలోను, రాష్ట్రాలలోను వచ్చే అయిదు సంవత్సరాలకు కొత్త పరిపాలకులను ఎన్నుకునే నిమిత్తం 25 కోట్ల వోటర్లు పాల్గొనే ఎన్నికల కార్యక్రమం మొన్న ప్రారంభమై వారంరోజులపాటు సాగుతుంది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మన దేశం, మన ప్రభుత్వం నడపబడుతున్న తీరు పట్ల అసంతృప్తి తెలపడానికి అన్నట్టు ఈ ఎన్నికలలో కొన్ని ఆశ్చర్యకరమైన ఫలితాలను మనం వినవచ్చు. అయినప్పటికి అధికారపక్షం పరిస్థితిలో పెద్ద మార్పు రాదనుకోండి.

ప్రజల నిజమైన భావాలు బ్యాలెటుద్వారా వ్యక్తం కావడం లేదంటే అందుకు కారణం ప్రజలలో రాజకీయ చైతన్యం లేకపోవడం కాదు వారి అసంతృప్తిని వ్యక్తంచేయగల సరైన రాజకీయపక్షం లేకపోవడంవల్లనే. నియోజకవర్గాలపై పట్టుగల ఎన్నికల యంత్రాంగం ఏ పార్టీకిలేదు కాంగ్రెసుకు అలాంటి యంత్రాంగం వున్నప్పటికీ, అది ఎన్నికల ముందే పనిచేస్తుంది. కాంగ్రెసువల్ల ప్రయోజనం పొందేవాడు ఎన్నికలకుముందు బయలుదేరి, తమ పార్టీకి వోట్లను సంపాదిస్తారు.

కాంగ్రెసు రాజ్యం పర్మిట్లపైన, లైసెన్సులపైన ఆధారపడివుంటుంది.అందువల్ల ఎన్నికలు న్యాయంగా, నిష్పాక్షికంగా జరిగాలంటే అరు నెలలముందు రాష్ట్రపతి పాలన ఏర్పడాలని రాజాజీ అంటున్నారంటే, అది అధికార పార్టీని ఓడించలేమన్న నిరాశవల్లనే. వాస్తవమేమంటే, ప్రతిపార్టీకూడా కాంగ్రెసు నమూనాపైనే రూపొందించబడింది ప్రతి పార్టీ కలవారి స్థాన లో లేనివారి రాజ్యాన్ని నెలకొల్పుతానని చెబుతుంది. కాని, తన పదిహేను సంవత్సరాలలోను ఏ పార్టీ అయినా పటిష్ఠమైన ఎన్నికల యంత్రాంగాన్ని నెలకొల్పుకుని వుంటే, అది ప్రజల అసంతృప్తిని కొల్లగొట్టి వుండేది

కాని, అన్నింటికంటె అత్యావశ్యకమైన విషయమేమంటే కాంగ్రెసుకు ప్రత్యామ్నాయమైన కార్యక్రమాన్ని రూపొందించేబదులు ప్రతిపక్షాలన్నికూడా కాంగ్రెసు నినాదాలను,ఆందోళనా పద్ధతులనే అనుకరించాయి.

ఏమైనప్పటికీ, అధ్యక్ష పాలనాపద్ధతి ప్రజాస్వామ్యమో,పార్లమెంటరీ పద్ధతి ప్రజాస్వామ్యమైనా దానిలో విధానాల సంఘర్షణ తప్పదు. తటస్థంగా ఓటర్లను చైతన్యవంతులనుచేసే ప్రయత్నమూ తప్పదు. అమెరికాలో కాని, బ్రిటన్‌లోకాని నూటికి 90 వంతుల వోటర్లకు ఎన్నికలరంగంలో దిగడానికి ముందే నిర్దిష్టమైన అభిప్రాయాలు వుంటాయి కాని ఇండియాలో ఇందుకు సరిగా భిన్నంగా జరుగుతున్నది. అంటే మన దేశంలో పార్టీల పద్ధతి ఇంకా శైశవదశలోనే వున్నదన్నమాట. ఇలాంటి పరిస్థితులలో ఒకవోటరు వ్యక్తిగత, కుల,మత, ప్రాంతీయ తత్వాలతో వోటు చేశాడంటే, అతడిని నిందించి ప్రయోజనం లేదు.

కాంగ్రెసు కనుక మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని జయప్రదం చేయదలచుకుంటే, అది నిర్దిష్టమైన కార్యక్రమంతో ఒక రాజకీయ పక్షంగా రూపొందాలి. అలాగే సువ్యవస్థితమైన ప్రతిపక్ష నిర్మాణానికి అది తోడ్పడాలి. ఇందుకు ఒక మార్గం — ఇనుకు సంపూర్ణమైన మెజారిటీరాని రాష్ట్రాలలో అది మంత్రివర్గ నిర్మాణానికి యత్నించరాదు. అలాంటి రాష్ట్రాలలో దానికి విడివిడిగా ఇతరపార్టీల కంటె ఎక్కువ సీట్లు వచ్చి వుంటే. ఇండిపెండెంట్లను కలుపుకుని మంత్రివర్గాలను నిర్మించాలనే తాత్రయానికి స్వస్తి చెప్పాలి.

"ఇతర పార్టీలకు అవకాశమివ్వాలి"

ఇతర పార్టీలు ప్రభుత్వాన్ని నడపడానికి అవకాశమిచ్చినట్టయితే, అది ప్రజాస్వామ్యాభివృద్ధికి తోడ్పడుతుంది ఆ ప్రతిపక్ష ప్రభుత్వాలకంటె కాంగ్రెసు ప్రభుత్వమే మెరుగని ప్రజలు తెలుసుకోనడానికి కూడా అప్పుడు అవకాశం కలుగుతుంది. కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం వున్నంతవరకు రాష్ట్రాలలో ఇతర పార్టీలు మిశ్రమ ప్రభుత్వాలైనా స్థాపించడానికి కాంగ్రెసు అంగీకరించాలి.

అలాంటప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. అలాకాకుండా కాంగ్రెసు ఏదో కుట్రకోణంచేసి, ప్రతిపక్షాలు అధికారానికి రాకుండాచేస్తే, ప్రతిపక్షాలలో ఎన్నికలపట్ల విశ్వాసం సన్నగిల్లి, అవి వీధులలో పోరాటాలు సడిపి కాంగ్రెసును పదభ్రష్టం చేయడానికి ప్రయత్నిస్తాయి.

ఢిల్లీ డైరీ
—శ్రీ దుర్గాదాస్

ప్రస్తుతం ప్రమాదం ఏర్పడింది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికికాదు— మన దేశానికి,దేశభద్రతకు సుస్థిరతకు. అనియా, ప్రపంచ వ్యవహారాలలో అది నిర్వహించవలసిన పాత్రకు ప్రమాదం ఏర్పడింది. ఇక్కడ కూడా దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలకంటె వ్యక్తులకు ప్రాధాన్య మివ్వడం జరుగుతున్నది. దేశం ఒక రాజునో, నియంతనో ఎన్నుకుంటున్న దన్నట్టుగా ప్రధాని పదవికోసం ఎగబడ్డం జరుగుతున్నది. నిజమే. ఇంగ్లండులోని ప్రధానికి క్రమేణా అమెరికా ప్రెసిడెంటుకున్న అధికారాలు లభించాయి. కాని, ఇంగ్లండు చిన్న దేశం. ఇక ముందు మన ప్రజలు చూచేది ప్రధాని వ్యక్తిత్వాన్ని కాదు— ప్రధాని, మంత్రివర్గ సభ్యులు దేశ సమస్యలను ఎలా పరిష్కరించారన్న విషయాన్నే వారు పరిశీలిస్తారు.

ప్రధాని పదవికి ఆరుగురు అభ్యర్థులు

కాంగ్రెసులో ప్రధానులు కాగలిగినవారు చాలా మంది వున్నారు. ఇప్పటివరకు కాఫీహౌట్సులోను, రైళ్ళలోను ఈ పదవికి అడుపేట్ల వరకు వినవస్తున్నాయి.

శ్రీ కామరాజ్‌కు ప్రజలతో సన్నిహిత సంబంధం వుంది. ప్రధానికి కావలసిన రాజకీయ, పరిపాలనానుభవం ఆయనకు వుంది. ఇక, శ్రీమతి ఇందిరా గాంధి ప్రధానిగా ఇప్పటికే దేశ, విదేశాలలో మంచి పేరు తెచ్చుకున్నారు. శ్రీ మురార్జీదేశాయ్ పటిష్ఠమైన పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారు. శ్రీ ఎస్.కె. పాటిల్ అధ్యక్షీయ రాజకీయవేత్తగాను, సుదీర్ఘమైన పరిపాలనానుభవం గలవారుగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఖ్యాతి తెచ్చుకున్నారు. శ్రీ చావన్ పార్టీ నిర్వహణలో ప్రతిభావంతుడు, కేంద్రానికి వచ్చిన తర్వాత ఆయన ప్రతిష్ఠ పెరిగింది. ఇక విజయలక్ష్మి పండిట్, డి. పి. మిశ్రా, సంజీవరెడ్డి, అతుల్య ఘోష్‌ల అర్హతలు కూడా వున్నాయి.

అయితే, ఒక్కుటుంబ యం మాత్రం ఖాయం. ఈ నాయకులలో ఎవ్వరికీ తిరుగులేని జాతీయ నాయకత్వ ప్రతిపత్తిగాని, నిర్ణయాలు చేయడంలోఎవ్వరు ప్రశ్నించలేని ప్రభావంకాని లేవని ఒప్పుకోనక తప్పదు.

దురదృష్టవశాత్తు, లాబీ వర్గాలవాడు వర్గాలవారీగా పనిచేస్తున్నారు. ఏకఛత్రాధిపతిగా వుండగల ప్రధాని కావాలని వీరి వాదన

ఎన్నికల ఫలితాలను సమీక్షించడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఫిబ్రవరి ఆఖరులో సమావేశంకావాలి. సమష్టి నాయకత్వం అనే భావన చచ్చి అపకీర్తి చేయాలి.

ముఖ్యమైన ఏడు పదవులు

ముఖ్యమైన ఏడు పదవులకు— రాష్ట్రపతి, ప్రధాని, ముగ్గురు ఉపప్రధానులు, ఒక రాయబారి, కాంగ్రెసు అధ్యక్షుడు—కాంగ్రెసు అధిష్ఠాన వర్గం తన అభ్యర్థులను నిర్ణయించాలి.

నేడు కేంద్ర నాయకత్వం అనేది గాని, కేంద్ర స్థాయిలో ఆలోచన అనేది కాని కానరావు. దేశ రక్షణ, ఆర్థిక విషయాలు, సంక్షేమ కార్యకలాపాలను పర్యవేక్షణ చేయడానికి ముగ్గురు ఉపప్రధానులను నియమించాలి ప్రధానితో కలిసి వీరు "అంతరంగిక మంత్రివర్గం"గా ఏర్పడాలి.

కొత్త నాయకులను ఎదుర్కొనే బాధ్యతలు చాలా తీవ్రమైనవి. కొత్తనాయకులకు మూడు ముఖ్యమైన బాధ్యత లున్నాయి.

కొత్త నాయకత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలకు విశ్వాసం కలిగించాలి.

రెండవది-కొత్తనాయకత్వం ఉత్తమ ప్రభుత్వాన్ని, ఆర్థిక సుస్థిరత్వాన్ని నెలకొల్పాలి.

మారిన పరిస్థితులకు అనుగుణంగా విదేశాంగ వ్యవహారాలపై అది తన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి.

ఇండియా తన కాళ్ళపై తాను నిలబడితేతప్ప దానిక పూర్వపు ప్రతిష్ఠ చేకూరదు. అంటే వచ్చే రెండు సంవత్సరాలు మన ఆర్థికపరిస్థితిని సరిదిద్దడం పట్ల ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలి.

మనం చైనా, పాకిస్తాన్‌లతో మన సంబంధాలను అభివృద్ధి పరచుకొనడానికియత్నించాలి." ఈ రెండు దేశాలలో మొదటిది రాజకీయ సంక్షోభంలోను, రెండవది ఆర్థిక సంక్షోభంలోను చిక్కుకున్నది. అయుధోత్పత్తి పోటీ వల్లనే తమ దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని పాకిస్తాన్ ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నది. అలాగే ఇండియాపై దాడి చేసినప్పటినుంచి తనకు చెడు రోజులు ప్రారంభమైనట్టు చైనా గుర్తిస్తున్నది.

అయితే, మనంతట మనం చైనాతో శాంతి చర్చలను ప్రారంభించనక్కరలేదు అలా చేస్తే, అది బలహీనతకు చిహ్నంగా అది పరిగణింపవచ్చు. పాకిస్తాన్, చైనాలు శాంతి కాంక్షను వ్యక్తంచేసినప్పుడు మనం వాటితో చర్చించడానికి సిద్ధంగా వుండాలి.

ప్రపంచ రాజ్యాలలో తిరిగి మన స్థానాన్ని సంపాదించుకొనడానికి కాని, దాన్ని మరింత అధ్వాన్నం చేసుకొనడానికి కాని వచ్చే సంవత్సరం వుపయోగపడుతుంది.

"ఏదో, కరువుకాలం! పిలిచి మరీ డబ్బిస్తానంటుంటే వద్దనడం భావ్యం కాదుగాని, వోటుమాత్రం నాచిత్తంవచ్చినవారికే వేస్తాను."

కదలివెడుతున్న సైబీరియా మైదానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—పశ్చిమ సైబీరియా మైదానం మెల్లగా ఉత్తర దిశగా కదిలివెడుతున్నట్టు లాగోలిక శాస్త్రజ్ఞుడు శ్రీ డిమిట్రా పియల్కోవ్ తెలియజేశారు.

పెక్కు యూరోపియన్ రాజ్యాలతో కూడిన సువిశాలమైన వల్లపు ప్రాంతం కడచిన పదింకల యేళ్ళలో ఉత్తర దిశగా పది కిలోమీటర్లు తరలి వెళ్ళిందని శ్రీ పియల్కోవ్ పేర్కొన్నట్టు టాస్ వెల్లడించింది.

ఈ మైదానం శీతాగర్భం పై ఉత్తర దిశగా బరగి వున్న మూడు కిలోమీటర్ల మందం గల ప్లాస్టిక్‌మట్టి పొర వుంటుంది. దానివల్లనే ఈ ప్రాంతం కదలి వెడుతున్నదని శ్రీ పియల్కోవ్ వివరించారు.

నల్లగొండలో మధ్యాహ్నంపోలింగ్ ఆపివేత

కొట్లాట ఫలితంగా

నెల్లూరు, ఫిబ్రవరి 16 — ఇక్కడకు 50 మైళ్ళ దూరంలో వున్న నల్లగొండ గ్రామంలోనిన్న మధ్యాహ్నం పోలింగ్‌ఆపివేయబడింది. ఎన్నికల విషయమై ఇరుపార్టీల మధ్య నిన్న సంఘర్షణ జరిగిన ఫలితంగా పోలింగ్‌ను మధ్యాహ్నం నుంచి నిలిపివేయడం జరిగినట్టు తెలుస్తున్నది.

నల్లగొండ, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో వున్నది. ఈ నియోజకవర్గానికి స్వతంత్ర, కాంగ్రెసు, ఇండిపెండెంటు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

జనరల్ ఎన్నికలు—స్త్రీ వోటర్ల చైతన్యం

రాజ్యాంగ చట్టంలో 329 వ ప్రకరణం ప్రకారం 21 సంవత్సరాలకు తగ్గని వయసుగల స్త్రీలు, పురుషులు అందరికీ, అంటే వయోజనులయిన పౌరులందరికీ వోటువేసే హక్కువున్నది. భారతదేశంలో ఈ దేశంలో నివసిస్తూందనివారికి, మతిస్థిరం లేనివారికి, నేరస్థులకు, అవినీతిపరులకి మాత్రం ఈ హక్కు వుండదు.

అమెరికాలో స్త్రీలకు వోటుహక్కు లభించినది 1920 లో, బ్రిటన్‌లో మహిళలు దీర్ఘకాలపాటు పోరాటం సాగించినమీదట 1928 లో ఈ హక్కును పొందగలిగారు. ఫ్రాన్సులో స్త్రీలకు వోటుహక్కు 1944 వరకు లభించలేదు. ఇక స్విట్జర్లండ్‌లో నేటివరకు స్త్రీలకు వోటు చేసే హక్కు లేనేలేదు.

భారతదేశంలోని మొత్తం వోటర్లలో దాదాపు సగంమంది మహిళలే.1962 ఎన్నికలలో మొత్తం వోటర్లు 21 కోట్ల 60 లక్షల మంది. వీరిలో ఎదికోట్ల 20 లక్షల మంది స్త్రీలు. వీరిలో నాలుగు కోట్ల 20 లక్షలమంది వోటుచేశారు.

1962 సంవత్సరపు ఎన్నికలలో కేరళ, మద్రాసు రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతమయిన మణిపూర్‌లోను, వోటర్లలో పురుషులకంటే స్త్రీలే ఎక్కువమంది. మద్రాసులో పురుషుల సంఖ్య 92 లక్షలయితే స్త్రీ వోటర్లసంఖ్య94 లక్షలదాకా ఉంది కేరళలో స్త్రీ వోటర్లు 40 లక్షల 50 వేల మంది ఉండగా, పురుషులు 39 లక్షల 65 వేలు మాత్రమే,ఇక మణిపూర్‌లో పురుషులసంఖ్య రెండు లక్షలయితే, స్త్రీ వోటర్ల సంఖ్య దాదాపు రెండు లక్షల అయిదువేలు.

లోగడ జరిగిన ఎన్నికలలో పరాయి వారికి తమ పేర్లు వెల్లడించే ఆచారం లేకపోవడంచేతను, ఎన్నికల సిబ్బందికి, "ఫలానివారికి తల్లులు"మని చెప్పడం మినహా పేర్లు వగైరా తెలియచేయకపోవడం మూలంగాను, చాలామంది స్త్రీ వోటర్ల పేర్లను పట్టికలలో నుంచి కొట్టివేయవలసిన అవసరం ఏర్పడింది. స్త్రీ వోటరు ఎవరయినదీ ఎన్నికల సిబ్బందే గుర్తించాలంటే వారు తెలియచేయవలసింది తమ పేర్లను గాని, ఎవరో ఇతరులతో తమకు గల బంధుత్వం కాదు. అందుచేత పేరు వగైరా వివరాలు తెలియపరచనిదే వోటరును ఎవరినీ పట్టికలలో చేర్చేందుకు వీలుండదు. ఒకానొక నియోజకవర్గంలోని వయోజనులయినస్త్రీల పేర్లు అన్నీ వోటర్ల పట్టికలో వున్నదీ, లేనిదీ సరిచూడడం అవసరం.

ఇక ఈనాడు, అంతకంతకు హెచ్చుమంది స్త్రీలు తమకు గల హక్కును వినియోగించుకుని వోటుచేసేందుకు ముందుకు వస్తున్నారు. పోలింగ్ కేంద్రాలదగ్గర అజాయిషీ బాధ్యతలను వహించేందుకు సైతం సిద్ధపడుతున్నారు. స్త్రీ వోటర్లకు ప్రత్యేక వసుపాయాలను కల్పించడ మవుతుంది. కొన్నిచోట్లనయితే, ఘోషాస్త్రీల కోసమని విడిగా పోలింగ్ బూత్‌లుఏర్పాటవుతున్నాయి కూడా. అయితే సర్వసాధారణంగా పురుషులను, స్త్రీలను రెండు విడివిడి వరుసలలో నిలబడేట్టుచేసి, ఒకరి తర్వాత ఒకరిని వోటు చేసేందుకు పంపుతూఉంటారు.

కొందరు మహిళలకు బోస్టు ద్వారా వోటు చేసే అవకాశం కల్పించడమవుతున్నది. ఇలాంటివారికి రిటర్నింగ్ ఆఫీసర్లు వోటు పత్రాలను అందచేస్తారు. వారు పోలింగ్ మొదలయ్యే ముందుగాని తమ కిష్టమయిన అభ్యర్థి పేరుపై ఎన్నికల గుర్తుపై ముద్రవేసి, ఆ ఓటు పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్‌కు తిప్పిపంపవలసి ఉంటుంది.

దేశంలో సాయుధ సిబ్బంది భార్యలకు, విదేశాలలోని మన దేశపు రాయబారి కార్యాలయాల సిబ్బంది భార్యలకు ఈ సదుపాయం లభిస్తుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాష్ట్రగవర్నర్లు, లోకసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రుల భార్యలకు, కూడా ఈ సదుపాయం లభిస్తుంది.

స్త్రీ వోటర్లు పోస్టుద్వారా పంపే వోటు పత్రాలను ఉంచిన కవర్ల మీద ఇంగ్లీషులో "ఎవ్" లేదా "డబ్ల్యు" అనే అక్షరాలు ముద్రించి వుంటాయి.

61 లోకసభ సీట్లకు ముఖాముఖి పోటీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 — మొత్తం దేశంలో 61 లోకసభ స్థానాలకు ముఖాముఖి పోటీలు జరుగుతున్నాయి. ఈ స్థానాలన్నిటికి కాంగ్రెసు పోటీ చేస్తున్నది.

దేశంలోకల్లా మద్రాసులోనే ఎక్కువ లోకసభ స్థానాలకు సరాసరి పోటీలు జరుగుతున్నాయి. ఆ రాష్ట్రంలో అట్టి సీట్లు పది

ఒరిస్సాలో ప్రతిపక్షాల సమష్టి కార్యక్రమం

భువనేశ్వర్, ఫిబ్రవరి 16 — ఒరిస్సా ఎన్నికలలో ప్రతిపక్షం విజయాన్ని పొంది, స్వతంత్ర, జనకాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వం ఏర్పడగలదన్న విశ్వాసంతో నిన్న స్వతంత్ర, జనకాంగ్రెసు పార్టీలు 21 అంశాలతో కూడిన సమష్టి కార్యక్రమాన్ని ప్రకటించాయి.

రాష్ట్రంలో ఏర్పాటైన బలమైన కాంగ్రెసు వ్యతిరేకకూటంలో ఈ రెండు పార్టీలు ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నాయి.

ఈ సమష్టి కార్యక్రమాన్ని ప్రకటించడంలో ప్రతిపక్షాల ఎన్నికల ప్రచారం నూతన రూపాన్ని దాల్చింది. పోలింగ్ ఇంకా ఆరు రోజులలో జరగనున్నది. రాష్ట్రంలో నిర్మలమైన, ఉత్తమమైన ప్రభుత్వాన్ని స్థాపించగలమని ఆ రెండు పార్టీలు వాగ్దానం చేశాయి.

హాంకాంగ్,ఫిబ్రవరి 16 — వియత్నాం యుద్ధాన్ని అంతమొందించడంలో తోడ్పడవలసిందిగా ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్ పోప్ పాల్‌ను కోరారు

కలవు. పశ్చిమ బెంగాల్‌లో రెండు మిగిలి, మైసూరులో ఏడు, గుజరాత్ ఒరిస్సాలలో ఒక్కొక్కదానిలో ఆరు చొప్పున కలవు.

చిత్తూరు జిల్లాలో 60 శాతం ఓట్లు పోలింగ్

చిత్తూరు, ఫిబ్రవరి 16— చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు, పీలేరు, తంబళపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలలో నిన్న పోలింగ్‌లో సూటికి 60 వంతుల ఓట్లు పోలయినట్టు వార్తలు అందాయి.

కల్లూరు, తమ్మంచెరువు, పీలేరు, కలికిరి, చింతపట్ల, వాయల్పాడులో పోలింగ్ సుమ్మరంగా జరిగింది.

వాయల్పాడు నియ

ప్రజాస్వామ్య పరిరక్షణకై తిరిగి కాంగ్రెసు పాలన

-వివిధ నియోజకవర్గాలలో వోటర్లకు నాయకుల విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి ఫిబ్రవరి 16— "కాంగ్రెసును ఓడించడమంటే దేశాన్ని చిన్నాభిన్నం చేసు కోవడమే వినా వేరుకాదు. కాంగ్రెసు కాక దేశాన్ని పరిపాలించగల పార్టీ ఒక్కటీ ఈరోజు లేదు. కనుక, కాంగ్రెసు సంస్థను చూచి, వ్యక్తుల పట్ల వైమనస్యం వున్నా- కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిన దిగా కోరుతున్నాను"అని కేంద్ర మంత్రి శ్రీ వీలం సంజీవరెడ్డి మొన్న పుత్తూరులో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఉద్బోధించారు.

వేదికపై స్థానిక కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. నారాయణరెడ్డి, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. దాసు, స్థానిక పంచాయతీ అధ్యక్షులు, పుత్తూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చెంచురెడ్డి తదితరులు ఆసీనులయారు. పంచాయతీవారు కేంద్ర మంత్రి శ్రీ వీలం సంజీవరెడ్డికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ వీలం సంజీవరెడ్డి 'ఇ కా ఇలా అన్నారు: "దేశంలో బలమైన ప్రతిపక్ష పార్టీ ఒక్కటీలేదు. కమ్యూనిస్టు పార్టీవుంటే రెండుగా చీలిపోయింది వారిరువురు మధు తిట్టడం మానివేసి, వారిలో, వారే తిట్టుకో వడం బహు తమాషాగా వుంటుంది. నేను బెంగాల్ అంతటా పర్యటించాను. వారిలో వారు తిట్టుకోవడం అక్కడ చూడాలి. ఈ స్థితిలో వారి చేతికి అధికారం ఇవ్వడం మంచిదికాదు. ఇప్పుడు దేశాన్ని సక్రమమైన మార్గంలో నడిపి, దేశప్రజల క్షేమం కాపాడ కలిగినది ఒక్క కాంగ్రెసు మాత్రమే. కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించండి.

"కాంగ్రెసులో కూడా కొంతమంది చీడ పురుగులు ప్రవేశించారు. వారిని సాధ్యమైనంత తొందరగా సంస్థ నుంచి సాగనంపి పంపడము కాపాడవలసివున్నది. ఇలాంటి చిన్నచిన్నవాటిని చూచి కాంగ్రెసు సంస్థనే నాశనం చేయవలెనని ప్రయత్నిస్తే, ఈ స్థితిలో దేశాన్నే నాశనం చేసినవారవు తారు. వ్యక్తులు ప్రధానం కాదు. కాంగ్రెసు సంస్థను చూసి, దేశాన్ని కాపాడగల కాంగ్రెసును గుర్తించి కాంగ్రెసు అభ్యర్థులకు ఓట్లు వేయవలసివున్నది."

నియోజకవర్గం అభ్యర్థి శ్రీ వి. నారాయణ రెడ్డి తను గత ఎన్నికలలో శాసనసభ్యులయినప్పటి నుంచి నేటివరకు తాలూకాకు చేసిన పనుల గురించి విపులంగా ప్రసంగించారు. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి శ్రీ పి. దాసు కూడా సభలో ప్రసంగించారు.

తాడికొండ

తాడికొండ, ఫిబ్రవరి 16— గుంటూరు మునిసిపల్ చైర్మన్, శాసన సభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య గత రాత్రి ఇక్కడ కాంగ్రెసు ప్రచార రెండవ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ, దేశ ప్రగతిని కాంగ్రెసు సంస్థ తప్ప మరొక పార్టీ సాధించలేదని. బూటకపు ప్రచారాలకు మోసపోవద్దని, అసెంబ్లీ అభ్యర్థి శ్రీ గద్దె వెంకట రత్తయ్య, పార్లమెంటు అభ్యర్థి శ్రీ కొత్త రమారామయ్యగార్లను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. హరిజనవాడలోను ముస్లిం వెంటలోను అయన ప్రసంగించారు. అయా చోట్ల ప్రజలు వారికి సమమైన స్వాతంత్రం ఇచ్చారు. అభ్యర్థి శ్రీ రత్తయ్య తమను గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు, పంచాయతీ అధ్యక్షులు శ్రీ మంచికలపూడి సుబ్బారావు శ్రీయుతులు మల్లెల శ్రీనాథచౌదరి, నూకవరపు మల్లేశ్వరరావు కొమ్మినేని కోటేశ్వరరావు, తదితర పెద్దలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

మైలవరం

మైలవరం, ఫిబ్రవరి 16 — మైలవరం నియోజకవర్గంలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం తీవ్రస్థాయి నందుకున్నది. అభ్యర్థి శ్రీ చనమోలు వెంకట్రావు దాదాపు అన్ని గ్రామాలలోను పర్యటించి, ఇంటింటికి తిరిగి ప్రతి ఓటరును కలుసుకొని కాంగ్రెసుకే ఓట్లు ఇవ్వవలసినదిగా అభ్యర్థించారు.

గొల్లపూడి యువజన కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ కోమటి దశరథరామయ్య ఆధ్వర్యాన సుమారు మూడు వందల సైకిళ్ళపై గొల్లపూడి, రాయనపాడు, ఇక్కడపూడి, కాడేపల్లి, వెలగలేరు, కౌలూరు, కొండపల్లి, కొరుమరు, చెళుమూరు, వెంకటాపురం, మైలవరం, వెలదం, చందర్లాపాడు గ్రామాలలో పర్యటించి కాంగ్రెసు ఎన్నికల ప్రచారం సాగించారు. చందర్లాపాడులో బహిరంగ సభ జరిగినది. శ్రీ ముక్కామల రామయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఉపన్యసిస్తూ ప్రజాస్వామ్యంలో విద్యాసంలేని ఉభయ కమ్యూనిస్టులకు ఓట్లు ఇస్తే ప్రయోజనం లేదని, తప్పక కాంగ్రెసు అభ్యర్థి, యువకులు, విద్యావంతులు శ్రీ చనమోలు వెంకట్రావుకే తప్పక ఓట్లు ఇచ్చి గెలిపించవలెనని విజ్ఞప్తి చేశారు.

సభలో సర్వశ్రీ అప్పికట్ల తోట కృష్ణ, ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు, దగ్గుమిల్లి మధుసూదనరావు, ఉడుగంటి బాల వీరరామయ్య, కొండపల్లి కృష్ణారెడ్డి, చనమోలు వెంకట్రావు, ఏలూరివారు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు ఉపన్యసించారు

గంగినేని సర్పంచ్ శ్రీ కోపూరి వెంకటసుబ్బారావు కౌలూరు సర్పంచ్ శ్రీ గుదే తిరుపతిరావు, కొండపల్లి ఫిర్కా కాంగ్రెసు కార్యకర్తలకు నాయకత్వం వహించి, రాత్రిం బవళ్ళు గ్రామాలలో పర్యటించి కాంగ్రెసుకు అఖండవిజయం చేకూర్చుటకు కృషి చేస్తున్నారు.

రామచంద్రపురం

రామచంద్రపురం, ఫిబ్రవరి 16— ఇక్కడ పోటీ చేస్తున్న వారిలో చెప్పుకోదగ్గ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ కూర్మాపురం శేషగిరిరావు. ఈయనను మ్యూనిస్టు పార్టీలో ఉత్తరభాగాలు బలపరుస్తూ గిట్టిగా పని చేస్తున్నాయి. ఏడుగురు పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెసువాదులు కలిసికట్టుగా పని చేస్తే మనాయాసంగా కాంగ్రెసు గెలవవచ్చు. స్థానిక ప్రముఖులు శ్రీ కె. రామచంద్రరాజు కాంగ్రెసు అభ్యర్థిని బలపరుస్తూ ప్రచారం ప్రారంభించి నప్పటినుంచి కాంగ్రెసుకు విజయావకాశాలు హెచ్చుగా కనిపిస్తున్నాయి.

పామర్రు

పామర్రు నియోజకవర్గంలో మాజీ మంత్రి శ్రీ పట్టాభి రామారావు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇక్కడ పోటీ చేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి ప్రజల మద్దతు ఉన్నట్టు చెప్పుకుంటున్నా చివరకు శ్రీ పట్టాభి రామారావు విజయం తథ్యమనే నరఁలా ఉనవస్తున్నది.

కంగవరం

జగ్గయ్యపేట ఫిబ్రవరి 16 — మొన్న కంగవరంలో కాంగ్రెసు బహిరంగసభ జరిగినది. శ్రీ చిందు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చిల్లకంటి పూర్ణచంద్రరావు ధూళిపాళ వెంకటేశ్వర్లు, వావిరెడ్డి కృష్ణప్రసాద్, వావిరెడ్డి పంజాక్షి, కాంగ్రెసు అభ్యర్థి రేపాల బుచ్చి రామశేషయ్యశెట్టి ఉపన్యసించారు. గ్రామ ప్రజలు ఉత్సాహముతో కాంగ్రెసును గెలిపిస్తామని చెప్పారు.

సామర్లకోటలో ముఖ్యమంత్రి ప్రసంగం

పెద్దాపురం, ఫిబ్రవరి 16— "మనలో పుట్టి పుష్పలో గతించే చిల్లరమల్లర పార్టీల వల్ల కాని, ఒక సిద్ధాంతం, ప్రత్యేక కార్యక్రమంలేని నిరాధారులైన ఇండిపెండెంటు అభ్యర్థులవల్ల కాని ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందంటే మాత్రం ఈ రోజులలో సమ్మేవారే లేరు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న పెద్దాపురం శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కొండపల్లి కృష్ణమూర్తిని, కాకినాడ లోకసభ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మొసలికంటి తిరుమలరావును బలపరిచేందుకు సామర్లకోటలో పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన శ్రీ తిలక్ చౌక్‌లో జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "దేశంలో అన్నము, వేసరికాన్ని, దారిద్ర్యాన్ని పోగొట్టుకొనేందుకు సుస్థిర ప్రభుత్వం అవసరం అందుకు ఎన్నికలు ఒక సాధన మాత్రమే అయితే, మరి ఈనాడు మన దేశంలో ఇన్ని రకాల పార్టీలు అటువంటి ఎటుత్వ ప్రభుత్వాన్ని ఎలాగునెలకొల్పలేపోతకనుక, అవికాంగ్రెసును దుయ్యబట్టడమే ఒక కార్యక్రమంగా రూపొందించుకొని ఎన్నికల రంగంలో ప్రవేశించాయి. వాటికి తోకలుగా తాడూ, బొంగరం లేని ఇండిపెండెంట్లు కుతంత్రంతో కాంగ్రెసును ఎదుర్కొన దలచారు. ఉత్తుంగ హిమాలయ శిఖర మహోన్నత ప్రజాభిమానం గల భారత జాతీయ కాంగ్రెసు ఈ ఎన్నికలలో ప్రతి పక్షాల సవాలును ధైర్యంతో ఎదుర్కొని అఖండ విజయాన్ని సాధించగలదనే నమ్మకం ప్రజలు దానియందు చూపుతున్న అభిమానమే దాటుతున్నది. అందుకు మీకు వా కృతజ్ఞుణ్ణి".

ముఖ్యమంత్రి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, గత 20 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ సమున్నత ప్రగతికి కాంగ్రెసులోను, వివిధ రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన కృషిని వివరించారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టంగా వుండవలెనంటే పవిత్రమైన ఓట్లను కాంగ్రెసుకు ఇచ్చి నటివమయిన ప్రభుత్వాన్ని నెలకొల్పుకోవలసిందని కూడా ఆయన ఓటరులను అభ్యర్థించారు. చిల్లరమల్లర పార్టీల వల్ల మన స్వాతంత్ర్యం మనగడకే ముప్పు వస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. పరోక్షి చెప్పినా తప్పు వుంటే సరిదిద్దుకోవడానికి కాంగ్రెసు పార్టీ ఎప్పుడు సంసిద్ధంగానే వున్నదని, మరి అప్పు చూపెట్టలేక ఉత్రోవతో ఉడికిపోయే ప్రతిపక్షాల పనికిమాలినతనాన్ని ప్రజలు గుర్తించవలసిందని కూడా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కడచిన ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయాన్ని చేకూర్చిన రాజకీయ చైతన్యం గల తూర్పుగోదావరి జిల్లా ప్రజలు, ఈ ఎన్నికలలో మొత్తం 21 స్థానాలలోను కాంగ్రెసును గెలిపించి తమ ఆదర్శాన్ని నిలుపుకోవాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార శాఖమంత్రి శ్రీ కోట రామస్వామి ఈ బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ, బలీయమైన కాంగ్రెసును కాదని మరి ప్రతిపక్షాలు ఏర్పాటుచేసే మిశ్రమ ప్రభుత్వం ఎంతకాలం మనగలుగుతుందని ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెసును కాదని ప్రతిపక్షాలు ఏర్పరచే ప్రభుత్వం నియంతృత్వాన్ని తెచ్చిపెడుతుందేకాని, ప్రజాస్వామ్యాన్ని మాత్రం పరిరక్షించలేదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య దేశాలలో ఎక్కడా ఇండిపెండెంటుగా ఎన్నికలలో పోటీచేయడం వినలేదని, మరి మన దేశంలో ఇండిపెండెంటుగా పోటీ చేసేవారు "సినపైన కుతంత్రు"లని ఆయన అభివర్ణించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, సహకార శాఖ మంత్రి శ్రీ లోట రామస్వామి తమ విజ్ఞప్తిలో పెద్దాపురం శాసన సభ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి, కాకినాడ లోకసభ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మొసలికంటి తిరుమలరావును గెలిపించవలసినదని ఈ నియోజకవర్గం ప్రజలను కోరారు.

సామర్లకోట కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్వాగతం పలికారు.

చూర్పు గోదావరి జిల్లా అదిపత్తు చైర్మన్ శ్రీ ఎస్.బి.సి.బి.కె. సత్యనారాయణరావు, జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, శాసనసభ్యులు శ్రీ దంటు భాస్కరరావు ప్రభృతులు బహిరంగ సభకు హాజరయారు.

ఊరేగింపు

పెద్దాపురం నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ కొండపల్లి కృష్ణమూర్తిని బలపరుస్తూ కాంగ్రెసు కార్యకర్తలు మొన్న సామర్లకోట నుంచి పెదాపురం మీదుగా బ్రహ్మాండమైన ఊరేగింపును జరిపారు. సుమారు మూడు మైళ్ళ పొడవుగల ఈ ఊరేగింపులో త్రివర్ణ పతాకాలతో అలంకరించిన చిన్న కారులు, వ్యానులు, లారీలు, ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళు, సైకిళ్ళు,ఎడ్లబండ్లు,కాలువడంబలు పాల్గొన్నాయి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి, జిల్లా యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ రాజా కన్నబాబు, సామర్లకోట పట్టణ ప్రముఖులు శ్రీ యేలేటి వరరాజు, శ్రీ చందలాడ చినవీర్రాజు, పెద్దాపురం పట్టణ ప్రముఖులు శ్రీ గోలి సత్తెబ్బాయి, శ్రీ జిల్లా రామారావు ప్రభృతులు ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించి, కాట్రావులపల్లి, కట్టమూరు, పెద్దాపురం, సామర్లకోట, వేట్లపాలెం, మేడపాడు, పెద బ్రహ్మదేవంగ్రామాలఓటర్లను కాంగ్రెసుకుని అఖండవిజయం చేకూర్చవలసిందనికోరారు. దాదాపు అయిదు వేల మంది పాల్గొన్న ఈకాంగ్రెసు జైత్రయాత్రకు గ్రామగ్రామాన మహిళలు మంగళ గీతికలు పాడి ఘన స్వాగతం పలుకగా, పురుషులు కాంగ్రెసు విజయానికి కష్టించి పనిచేస్తామని ప్రతిన పూనారు.

యాదవసభ మద్దతు

తెనాలి, ఫిబ్రవరి 16 — గుంటూరుజిల్లా యాదవసభ కార్యవర్గం సమావేశం మొన్న ఇక్కడ జరిగినది. కాంగ్రెసు అభ్యర్థులను బలపరచవలసినదిగా తమ సంఘీయులను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

క్రైస్తవులకు విజ్ఞప్తి

రాజమండ్రి, ఫిబ్రవరి 16—హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షులు శ్రీ జి. కృపాదానం, కార్యదర్శి శ్రీ గుడా అబ్రహాం నేతాక సంయుక్త ప్రకటనచేస్తూ, పూర్తిగా కాంగ్రెసును బలపరచవలసినిగా రాష్ట్రంలోని క్రైస్తవులకు, వెనుకబడిన తరగతుల వారికి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు మతరహిత లౌకిక రాజ్యంలో విశ్వాసంగల సంస్థ అని, ఏమతం అభివృద్ధిలోను జోక్యం కల్పించుకోవడంలేదని, హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల పురోభివృద్ధికి విశేషంగా కృషిచేసిందని, ఈ కారణాలవల్ల కాంగ్రెసుకే ఓట్లు వేయవలెనని వారు తమప్రకటనలో వివరించారు.

రాజమండ్రిలో ప్రచారం

రాజమండ్రి, ఫిబ్రవరి 16— రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న పంచముఖ పోటీలో ముగ్గురు ఇండిపెండెంట్లు వున్నారు.

వీరు శ్రీ ఎమ్. బి. బి. ఎస్. ఆర్. శర్మ (న్యాయవాది) రాజమండ్రి వాణిజ్య మండలి కార్యదర్శి, రాజమండ్రి పట్టణ జనసంఘం కార్యదర్శి అయిన శ్రీ ఎస్. సత్యానందం, శ్రీ బి. ఈశ్వరప్ప.

శ్రీ ఎమ్.బి.బి.ఎస్ ఆర్. శర్మను ప్రజా సోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టు-కమ్యూనిస్టు పార్టీ, ప్రజాపార్టీలు బలపరుస్తున్నాయి.

ఈ ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పోతుల వీరభద్రరావులో, మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరితోను పోటీ చేస్తున్నారు.

పోలింగ్ జరగడానికి ఇంక రెండు రోజులు మాత్రమే వ్యవధి వున్నందున ఈ పట్టణంలో ఎన్నికల ప్రచారం అంతకంతకు తీవ్రస్థాయిలో పడుతున్నది.

రాజమండ్రి నియోజకవర్గంలో పోలింగ్ 18 వ తేదీన జరుగుతుంది. ఈ నియోజకవర్గంలో 77,431 మంది వోటర్లు వున్నారు. రాజమండ్రి మున్సిపాలిటీలోని 28 వార్డులకు 65 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు.

రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నాయి. అవి ఇవి: బూరుగుపూడి, రాజమండ్రి, కడియం, అనపర్తి, రామచంద్రపురం, పామర్రు కొవ్వూరు (పశ్చిమ గోదావరి జిల్లా.)

విజయవాడ పశ్చిమం

విజయవాడ ఫిబ్రవరి 16 — నేషనల్ జూట్‌వీవర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ రాంపిళ్ళ సయ్యద్ అప్పలస్వామి అధ్యక్షతన స్థానిక భవాని సురంలో జరిగినది. సమావేశానికి శ్రీయుతులు డాక్టర్ కె. ఎల్. రావు, మడుపిళ్ళ చిట్టి, మల్లెల శ్రీరామమూర్తి, గుడివాడ పేర్రాజు, అనుమాలశెట్టి శ్రీరాములు, బయన వీరరాఘవరావు ప్రక్కనవున్న విద్యాధరపురానికి చెందిన 40 కుటుంబాల బ్రాహ్మణులు హాజరయారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. ఆర్. రాజు బి.ఎస్.టి యు. పి. కార్యవర్గం తీర్మానసారం కార్మికులందరు కాంగ్రెసుకే వోట్లు వేసి శ్రీ మడుపిళ్ళ చిట్టిని గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు

డాక్టర్ రావు తమ ఉపన్యాసంలో విజయవాడ కాంగ్రెసువర్గితులో శ్రీచిట్టిగారిది ప్రధానమైనపాత్ర అని,అయనఅనేక కష్టాలు ఎదిన త్యాగశీలి అని, ప్రజలందరు కష్టపడి కాంగ్రెసును గెలిపించవలెనని విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, గుడివాడ పేర్రాజు, అనుమాలశెట్టి శ్రీరాములు, బయన వీరరాఘవరావు, షేక్ మస్తాను సాహెబ్, ఆకురాతి చిన్నయ్య మాట్లాడుతూ ఈ నాలుగురోజులు కాంగ్రెసుకార్యకర్తలు, కార్మికనాయకులు, ప్రజలు పట్టుదలతో పని చేసి శ్రీ చిట్టిని గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

జూట్ వీవర్సు అసోసియేషన్ తరపున శ్రీ వి. ఆర్. రాజు అసోసియేషన్ సభ్యులు సంవత్సరమంతా క్రమమైన పనిలేక, క్రాగడానికి నీరులేక, గృహవసతి లేక ఎండ, వానలో వచ్చేనిన సరయిన మజూరి దొరకక పడుతున్న బాధలువివరిస్తూ శ్రీ రావుకు మెమొరాండం సమర్పించారు. విద్యాధరపురబ్రాహ్మణులు సమ 40 కుటుంబాలవారు త్రాగడానికి నీరులేక, మునిసిపాలిటీవారికి చెందిన చెత్తచెదారంవేసేస్థలం మత గృహాలకు ఎదురుగా వున్నందువల్ల అనేక విధాలుగా బాధపడుతున్నామని, ప్రజారోగ్యానికి చాల భంగకరంగా వున్నదని శ్రీ తోన్న విత్తుల కృష్ణమూర్తి ద్వారా మెమొరాండం సమర్పించారు.

డాక్టరు రావు అందుకు తమ విచారం వెలిబుచ్చి, రెండు నెలల లోపుగానే నీటి వసతులు వేయించే ఏర్పాట్లు చేస్తామని, మునిసిపాలిటీకి తెలియచేసి అస్థలాన్నికూడా మార్పిస్తామని హామీ ఇచ్చారు.

ఉండినెల్లలో 21 రోజుల ఏనికడుము ఎత్తుకుని వోటుచేయ డానికి వచ్చిన మహిళ

శతాబ్దం కడచినా చైనాతో మనం యుద్ధం చేయలేమట

బందరు సభలో శ్రీ బసవపున్నయ్య వాదం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 16— "వందేండ్లు అయినా మనదేశం చైనాతో యుద్ధం చేయలేదు" అని మొన్న రాత్రి ఇక్కడి పార్కులో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య అభిభాషించారు.

"చైనాలో పార్టీ దృఢతరం కావించేందుకు కొంత ప్రజాకర్షణ జరుగుతున్న మాట నిజమే. అంతమాత్రాన అక్కడి ఏదో అల్లకల్లోలం జరుగుతున్నదని ప్రచారం చేయడంలో అర్థంలేదు" అని ఆయన అన్నారు.

"నువ్వే దుర్మార్గుణ జరిపింది చైనా" అని "రిపబ్లికిస్టులు", రాజేశ్వరరావుఅంటూ వుండడం, శాంతియుత విధానంతో పరిష్కరించుకోవాలని సూచించడాన్ని శ్రీ బసవపున్నయ్య తీవ్రంగా విమర్శించారు.

"దీనిని మేము దురాక్రమణగా గుర్తించం. అది సరిహద్దు తగాదాయే. ఈ సరిహద్దుకు గుర్తులుగా ఈ రెండు దేశాలు ఎల్లలా ఏపీ ఏర్పాటుచేసుకోనందున ఇలా జరగడం సహజం. ఇది కూడా అంతే, చైనాది దురాక్రమణగా మేము ఆత్మశుద్ధిగా నమ్మినవాడు మా శరీరంలో చివరి రక్తం బొట్టు వున్నంత వరకు మన దేశం కొరకు పోరాడగలం" అన్నారు.

70 కోట్లు ప్రజల చైనాతో, 50 కోట్లు ప్రజలు వున్న మనదేశం యుద్ధం తలపెడితే ఇరుదేశాలకు తీవ్రమైన నష్టం కలుగుతుందని అయన చెప్పారు.

సభకు శ్రీ గుండాబత్తుల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీ దారా శేషావతారం ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సన్నాల వేణుగోపాలరావును బలపరచవలసినదిగా కోరుతూ ప్రసంగించారు

సభలో ప్రభృతులు ఉపన్యాసకులను ఉక్కిరి బిక్కిరి చేశాయి.

జామిలో స్వతంత్రపార్టీ ప్రచారం

విశాఖపట్టం, ఫిబ్రవరి 16— జామి నియోజకవర్గంలో శ్రీ జి. బి అప్పారావు, శ్రీ చలమూరి రామకృష్ణ తదితరనాయకులు అన్నిగ్రామాలలోను బహిరంగసభలుజరిపారు కాంగ్రెసు అనుసరిస్తున్న విధానాలను వారు నిశితంగా విమర్శించారు. అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను శ్రీ రామకృష్ణ కోరారు. నియోజకవర్గంలోగల ఫిర్కాలలో పాదయాత్రలు జోరుగా సాగుతున్నాయి.

చింతలపూడిలో రిపబ్లికన్‌పార్టీ

కాకినాడరపుకోట, ఫిబ్రవరి 16—పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గం రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి శ్రీ జి. కృష్ణానీ విజయానికి కాకినాడరపుకోట ఫిర్కాలోని పేదవర్గాల ప్రజలంతా ఉత్సాహంతో కృషిచేస్తున్నారు. శ్రీ ఏ. నీలాంబరం ఈ కార్యక్రమాల నిర్వహణకు నాయకత్వం వహిస్తున్నారు. శ్రీ కృష్ణవేణి సతీమణి శ్రీమతి కోటేశ్వరి, శ్రీ డి.ఎస్.కె. మూర్తి ప్రభృతులు గ్రామాలలో తిరిగి ఓటర్లను కలుసుకొని వారి సహకార సానుభూతులను అభ్యర్థిస్తున్నారు.

లీగలవంద, సరసాపురం ప్రాంతంలో శ్రీ టి. రాఘవులు, శ్రీ కె. కళ్యాణం, తదితరులపూడి ప్రాంతంలో శ్రీ కొప్పర్తి శ్రీరాములు, శ్రీ మదిర లక్ష్మయ్య, యర్రగుంటపల్లి ప్రాంతంలో శ్రీ ప్రకాశం, శ్రీ రాజారత్నం, శ్రీ తాడేపల్లి బజికి శ్రీ కృపాలనీ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ గ్రామగ్రామాల ప్రచారంచేస్తున్నారు. నియోజకవర్గంలో సర్వత్రా అయనకు అండదండలు చేకూరుతున్నాయట.

విశాఖలో ప్రజాపార్టీ సభ

విశాఖపట్టం, ఫిబ్రవరి 16— మొన్న స్థానిక మునిసిపల్ స్టేడియంలో ప్రజాపార్టీ అభ్యర్థుల ఎన్నికల బహిరంగసభ జరిగినది. సభకు శ్రీ జి. అప్పలరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ముళ్లపూడి భద్రం, వై. శంకరరావు. రాచకొండ విశ్వనాథశాస్త్రి, విద్యార్థి ప్రతినిధులు అసేకులు శ్రీ తెన్నేటి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఉపన్యసించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, తమపై కాంగ్రెసు జరుపుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తానొక్కడనై, ఎన్నడు ఉక్కు ఫ్యాక్టరీని సాధిస్తానని చెప్పలేదని, ఏ ఒక్క వ్యక్తి వ్యక్తిగతంగా సామాజికపరమైన ఒక ప్రాజెక్టును సాధిస్తానని చెప్పడం ప్రగల్భం కాగలదని, అయితే, మహాత్ముడు ప్రజాబలంతో మాత్రమే స్వరాజ్య సాధనకు కీలకప్రాయుడమారని అయన అన్నారు.

కాంగ్రెసు సంస్థ నానాటికి కుళ్ళి, చివికి, అవకతవకలకు మూలపట్టగా తయారవుతున్నందునే తమవంటి "జాతీయ కాంగ్రెస్ వాదులు" సంస్థను వీడి విభిన్న గతులు త్రొక్కవలసి వచ్చినదని ఆయన చెప్పారు.

శ్రీ విశ్వనాథంకు వివిధ సంస్థలు చేసిన పూలమాలలను వేలంవేయగా రు 350 లు వసూలైనది. ఎన్నికలకు వలువురు నిధులను సేకరించడానికి పూనుకున్నారు.

తాడేపల్లిగూడెంలో శ్రీ విశ్వనాథం ప్రసంగం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 16— తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రజాపార్టీ ఎన్నికల ప్రచారాన్ని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రారంభించారు. పెంటపాడు, పట మట విప్పర్రులలో జరిగిన బహిరంగ సభలలో ఆయన ప్రసంగాలు చేశారు.

తాడేపల్లిగూడెంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ విశ్వనాథం ప్రసంగిస్తూ, దేశప్రయోజనాలను,ప్రజల శ్రేయోభివృద్ధిని కాంగ్రెసుపార్టీ విస్మరించి, ప్రతిష్ఠను కోల్పోయిందని ఎత్తిచూపారు. ప్రజలలో ప్రస్తుతం పెరిగిపోతున్న అసంతృప్తికి, లోపాలకు కారణాలు ప్రభుత్వ పాలనా యంత్రాంగంలో జాప్యం, అధికార దుర్వినియోగం అని అన్నారు.

తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న శ్రీ వ్రత్తి శేషయ్యకు ఓట్లు వేయవలసిందిగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తిచేశారు.

సభకు శ్రీ చలంబర్ల గున్నేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కాకినాడలో ఇండిపెండెంటు

కాకినాడ, ఫిబ్రవరి16-కాకినాడఅసెంబ్లీ నియోజకవర్గంలో పోటీచేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ బి. జి. సుబ్బరామిరెడ్డి బహిరంగసభ ఆదివారం సైదానంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీ వెంకటసుబ్బారావు అధ్యక్షతన మొన్న జరిగినది. సభలో స్థానిక న్యాయవాదులు శ్రీయుతులు సి. వి. రామవరప్రసాద్, పి ధర్మారావు, రామమూర్తి,మీరయ్య, టి మోహనరంగంప్రభృతులు పాల్గొన్నారు.

అభ్యర్థి శ్రీ బి. జి. సుబ్బరామిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, తాను కాంగ్రెసులోనే ఇంత కాలం వుండి కాంగ్రెసు టిక్కెట్టుకు దరఖాస్తు పెట్టినా మంజూరు చేయలేదని. సెంట్రల్ కమిటీకి అప్పీలు చేసినప్పటికి లాభ లేకుండా పోయిందని.కాంగ్రెసు పార్టీ విధానాలు తమకు నచ్చలేదని, ప్రజల అభిప్రాయం ప్రకారం తాము కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నామని చెప్పారు.

స్వతంత్రపార్టీ సభ

కాకినాడ, ఫిబ్రవరి 16— ఇక్కడి అనుపత్రి పైదానంలో జ

మావో వ్యతిరేకులకు రష్యా ఆయుధ సహాయం

మావో సూచించినట్టు కాంటన్‌లో పోస్టర్లు

చైనా సైన్యంలో పలువురు అధికారుల తొలగింపు

హాంకాంగ్, ఫిబ్రవరి 16—

చైనాలో మావో వ్యతిరేకులకు ఆయుధాలను సరఫరా చేయగలమని సోవియెట్ యూనియన్ సూచించినట్టు ఆంగ్ల వార్తా పత్రిక "ది స్టార్" నిన్న తెలియజేసింది.

చైనా సైన్యంలో మావో ప్రతికూల వర్గానికి చెందిన పలువురు సైనికాధికారులను పదవులనుంచి తొలగించినట్టు తెలుస్తున్నది.

కాంటన్‌లోని మావో వ్యతిరేకవర్గంవారు అంటించిన పోస్టర్లలో ఈ విషయాలు పేర్కొన్నట్టు ఆ పత్రిక వివరించింది.

మావో "సాంస్కృతిక విప్లవాన్ని" కొనసాగించిన పక్షంలో సోవియెట్ నుంచి ఆయుధ సహాయాన్ని స్వీకరించగలమని ఒక పోస్టరులో పేర్కొన్నట్టు "ది స్టార్" తెలియజేసింది.

మావో వ్యతిరేకులకు ట్యాంకులుకూడా ఇవ్వగలమని రష్యా సూచించినట్టు కాంటన్ నుంచొచ్చిన ఒక వ్యక్తి తెలియజేశాడు.

పీకింగ్‌లో ఉన్నత సైనికాధికారి ఒకరు ఉలాన్‌బిటార్‌లో రష్యన్‌లతో రహస్య సమావేశాలు జరిపినట్టు కూడా ఆ పత్రిక పేర్కొన్నది.

జెన్ యీ ఆరోపణ

రష్యా, చైనాల మధ్య దౌత్య సంబంధాలు రద్దుకావడానికి తోడ్పడే పరిస్థితులను సృష్టించడానికి రష్యా యత్నిస్తున్నదని, ఎట్టి పరిస్థితులలోను చైనా తనకు తానుగా రష్యాతో దౌత్యసంబంధాలను రద్దుచేసుకోదని చైనా విదేశాంగమంత్రి చెన్ యీ చెప్పాడు.

1966 ఫిబ్రవరిలో మావోకు వ్యతిరేకంగా కుట్ర

టోక్యో, ఫిబ్రవరి 16— 1966 ఫిబ్రవరి మావోను వ్యతిరేకంగా జరిగిన సైనిక కుట్రలో చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్-సియావో-పింగ్ ప్రధాన భాగం అదిపతి టాంగ్‌చుకు తోడ్పాటు కలదని రక్షణమంత్రి లిన్‌పియావో వెల్లడించినట్టు పీకింగ్‌లోని జాపనీస్ విలేకరిపేర్కొన్నాడు.

మావో వ్యతిరేక సైనికోద్యోగులకు ఉద్వాసన

టోక్యో, ఫిబ్రవరి 16— చైనా సైన్యంలో మావో ప్రతికూలవర్గానికి చెందిన పలువురు సైనికాధికారులను పదవులనుంచి తొలగించినట్టు పీకింగ్ నుంచి జాపనీస్ పత్రికా విలేకరి వ్రాస్తున్నాడు.

సింకియాంగ్, ఇన్నర్ మంగోలియాల సైనికార్యకలాపాలను, ఇంకా పలువురు సైనికాధికారులను పదవులనుంచి తొలగించినట్టు తెలుస్తున్నది.

బ్రిటన్, రష్యాలపై పీకింగ్ ఆరోపణ

చైనాకు వ్యతిరేకంగా బ్రిటన్, రష్యాలు ప్రచురించినవని పనచైనా వార్తాసంస్థ ఆరోపించింది. బ్రిటిష్ పెట్టుబడిదారీవర్గతో కలసి చైనాకు వ్యతిరేకంగా కుట్ర జరపడానికే ప్రధాని కోసిగిన్ లండన్ సందర్శించినట్టు ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

సోవియెట్ సరిహద్దులలో చైనా సైనికులకు మావో హెచ్చరిక

సోవియెట్ సరిహద్దులలోని చైనా సైనికులు అప్రమత్తతలో వుండాలని మావో హెచ్చరించాడు.

సాంస్కృతిక విప్లవాన్ని బలహీనపరిచే ధోరణులు కానవస్తున్నవని. అందువల్ల చైనా సరిహద్దులలోని సేనలు ముఖ్యంగా సింకియాంగ్, పూర్వికిన్‌రాష్ట్రాల సరిహద్దుల సేనలు అప్రమత్తతతో వుండాలని ఆయన హెచ్చరించాడు.

యూఫుర్ జిల్లా అధికారి అరెస్టు

టోక్యో, ఫిబ్రవరి 16— యూఫుర్ జిల్లా ప్రధానాధికారిని టిబెట్ గారిసన్ కమాండర్‌ను మావో అనుచరులు అరెస్టు చేసినట్టు మాస్కో రేడియో మొన్న తెలిపింది.

యూఫుర్ జిల్లాలో అధిపత్యాన్ని మావో అనుకూల దళాలు వశపరచుకున్నట్టు మావో వ్యతిరేకులను బహిష్కరించినట్టు జపాన్ రేడియో ప్రసారం చేసింది.

టిబెట్‌లో మావో అనుకూలదళాలలో మావో వ్యతిరేకులు ఇంకా పోరాటాన్ని కొనసాగిస్తున్నట్టు యిది తెలిపింది.

హాంగ్‌కాంగ్ పరిహద్దులోవున్న పోఆన్‌లో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని, పభుత్వ కార్యాలయాలను మావో అనుకూల శక్తులు వశపరచుకొన్నట్టు హాంగ్‌కాంగ్‌కు చెందిన కమ్యూనిస్టు వ్యతిరేకపత్రికవ్రాసింది.

చైనాలో మరొక మేధావిపై విమర్శలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 16-చైనాప్రధాని ఆప్తమిత్రుడు హే-లై-లూపై పీపుల్స్ డెయిలీ నిన్న తీవ్ర విమర్శ సాగించింది.

అతడు పార్టీ విద్రోహిగా ఈ పత్రిక అభివర్ణించింది.

"హానోయ్‌పై దాడులను విరమిస్తేనే వియత్నాం శాంతిచర్చలు సాధ్యం"

-సమితి కార్యదర్శి ఉథాంట్ పునరుద్ఘాటన

న్యూయార్క్, ఫిబ్రవరి 16—

ఉత్తరవియత్నాంపై అమెరికా విమాన దాడులకు స్వస్తిచెప్పిన పక్షంలో అది ఆ వివాదంతో సంబంధంగల రాజ్యాల మధ్య అర్థవంతమైన సంభాషణలకు దారితీయగలదన్న విశ్వాసాన్ని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పునరుద్ఘాటించారు

సమితి ప్రధాన కార్యదర్శి అభిప్రాయాన్ని సమితి వర్గాలవారు తెలియజేస్తూ వియత్నాంలో శాంతిసాధనకు ముందు ఉత్తర వియత్నాంపై విమాన దాడులను ఉపసంహరించవలసిన అవసరం వున్నదని సూచించినట్టు ఆయన పునరుద్ఘాటించినట్టు వివరించారు.

ఉథాంట్ ప్రకటనలు సముచితమైన సందర్భంలో తేలని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ మొన్న పార్లమెంటులో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి ఉథాంట్ ప్రతినిధి నిరాకరించారు.

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను నిలిపివేసినపక్షంలో శాంతి చర్చలకు అనుగుణమైన వాతావరణం నెలకొనగలదన్న అభిప్రాయాన్ని మాత్రం ఉథాంట్ పునరుద్ఘాటించారని ఆయన ప్రతినిధి చెప్పారు.

రాబర్ట్ మెక్‌నమారా ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 16—ఉత్తర వియత్నాంపై విమాన దాడులు జరపడం వల్ల పరిమితమైన ఫలితాలను మాత్రమే సాధించినట్టు అమెరికా రక్షణ మంత్రి మెక్‌నమారా అమెరికన్ కాంగ్రెసుకు అందజేసిన నివేదికలో అంగీకరించినట్టు నేడిక్కడ అభిజ్ఞవర్గాలవారు తెలియచేశారు.

ప్రభుత్వ విధానంపట్ల అమెరికన్ మహిళల నిరసన

వాషింగ్టన్, ఫిబ్రవరి 16— వియత్నాం యుద్ధంలో అమెరికా జోక్యానికి నిరసనగా 2,500 మంది మహిళలు నినాదాలుచేస్తూ అమెరికా రక్షణ కార్యాలయంలోకి ప్రవేశించడానికి విఫలయత్నం చేశారు. కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పోలీసులు తీవ్ర కృషి చేయవలసివచ్చింది.

"విమాన దాడులకు భయపడి చర్చలకు అంగీకరించబోము"

ఉత్తర వియత్నాం స్పష్టీకరణ

హాంకాంగ్, ఫిబ్రవరి 16—బాంబులకు, బుల్లెట్లకు భయపడి అమెరికాతో చర్చలు జరపడానికి ఉత్తర వియత్నాం ఎన్నడూ అంగీకరించబోదని హానోయ్ రేడియో నిన్న స్పష్టంచేసింది.

ఉగాది యుద్ధవిరమణను ఉల్లంఘించిన అమెరికా, ఉత్తర వియత్నాంపై దాడుల విరమణ గడువును శాశ్వతంగా పొడిగించినట్టు ప్రకటించడం ద్వారా మరొక పన్నుగడ పన్నినదని ఆ రేడియో విమర్శించింది.

మధ్యవర్తిత్వానికి ఇథియోపియా రాజు సంసిద్ధత

న్యూయార్క్, ఫిబ్రవరి 16— ఉభయ పక్షాలు సమ్మతించి, పరిస్థితులు అనుకూలిస్తే వియత్నాంలో శాంతిసాధనకు తొడ్పడే ఎట్టి కృషినైనా చేయడానికి తాను సిద్ధమేనని ఇథియోపియా చక్రవర్తి చెప్పారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా యుద్ధనౌక ముంచివేత

సైగాన్, ఫిబ్రవరి 16— దక్షిణ వియత్నాంగ్ గెరిల్లాలు ఒక అమెరికన్ యుద్ధ నౌకను ముంచివేసి, మరి రెండింటికి నష్టం కల్పించారు.

ఈ సంఘటనలో ఒక అమెరికన్ నావికుడు తెలియడంలేదని, 13 మంది గాయపడినారని తెలుస్తున్నది

243 మంది ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ గెరిల్లాల మృతి

సైగాన్, ఫిబ్రవరి 16—వియత్నాంలో జరిగిన పెద్ద సంఘర్షణలో దక్షిణ కొరియన్ సైనికులు 243 మంది ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ సైనికులను విహతులను చేసినట్టు తెలుస్తున్నది.

కొరియన్ సేనలకు ఒక మోస్తరునష్టాలు సంభవించినట్టు తెలుస్తున్నది.

లూనార్ ఆర్బిటర్‌చే ఫొటోల సేకరణ

పసడేనా, ఫిబ్రవరి 16— చంద్రోపరితలం లోతిచిత్రాలను తీయవలసిందిగా అమెరికా లూనార్ ఆర్బిటర్-3 రోదసీ నౌక నిన్న శాస్త్రజ్ఞులు ఆదేశించినట్టు అది సక్రమంగా పనిచేస్తున్నట్టు రోదసీ పరిశోధన సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఒకటవ నెంబరు ప్రాంతంగా పరిగణింపబడుతున్న చోటును ఫొటో తీయడం సాధ్యపడినట్టు ఆయన తెలిపారు.

ఎన్నికల విశేషాలు

(1 వ పేజీ తరువాయి)

అయితే అహమ్మదాబాద్ జిల్లాలోని దజార్ గ్రామంలో నూటికి 97 పంతుల ఓట్లు పోల్ అయినవని వార్తలు అందినవి.

106 ఏళ్ళ వృద్ధురాలు

మద్రాసు, ఫిబ్రవరి 16— ప్రముఖ సినీతార శ్రీమతి సావిత్రి గణేశన్ నాయనమ్మ త్యాగరాజనగర్‌లో ఓటరు. ఆమె వయస్సు 106 ఏళ్ళు. నిన్న ఆమె తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.

పూనమల్లిలో పోలింగ్‌కేంద్రానికి ఒక వృద్ధ వనితను మంచంపై ఎక్కించి తీసుకువచ్చారు.

రెండు జతల బ్యాలెట్ పత్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— ఢిల్లీలోని ఒక ఓటరుకు రెండు జతల పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందినవని, వాటి నెంబర్లు వేరు వేరుగా వుందని తెలుస్తున్నది.

వాటిని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్ పత్రికల వారికి చూపించారు.

అయితే ఇది గుమస్తాల పొరపాటు అయి వుండవచ్చునని, ఈ విషయాన్ని తాను ఎలెక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళగలనని ఆయన అన్నారు.

రేపటి ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

నిడుమోలు నియోజక వర్గం నుంచి ప్రముఖ అలివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గుండూరు దానయ్య పోటీ చేస్తున్నారు. సరసంపేట నియోజక వర్గానికి మరొక అతివాద కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ ఏ. చెంకయ్య రావు పోటీ చేస్తున్నారు.

విసికొండ నియోజకవర్గానికి మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి.వి. శివయ్య, కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి భవనం జయప్రద పోటీ చేస్తున్నారు.

భాధ్రాద్రి పర్ణశాల బోర్డు మాజీ చైర్మన్ శ్రీ అనగాని భగవంతరావు (కాంగ్రెసు అభ్యర్థి) పోటీచేస్తున్న కూచిన పూడి నియోజకవర్గానికి కూడా ఎల్లుండే పోలింగ్ జరుగనున్నది.

రెండవ విడుత పోలింగ్‌లో ఈ క్రింది పార్లమెంటు నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం నరసారావుపేట, తిరుపతి, ఆదిలాబాద్, వరంగల్లు.

ఈ క్రింది నాలుగు పార్లమెంటరీ స్థానాలలో పాక్షికంగా పోలింగ్ జరుగుతుంది.

హైదరాబాదు, నల్లగొండ, భద్రాచలం, బొబ్బిలి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం విశాఖపట్నం పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్నారు.

మచిలీపట్నం నియోజకవర్గానికి శ్రీ పైడి అంకినీడు ప్రసాద్, నరసారావుపేటకు శ్రీ మద్దె సుదర్శనం, రాజమండ్రికి కర్నల్ డి. ఎస్ రాజు పోటీచేస్తున్నారు. ఈనియోజకవర్గంనుంచి కూడా ఎల్లుండి పోలింగ్ జరుగుతుంది.

18 వ తేదిన ఈ క్రింది అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగ్ జరుగుతుంది: శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి. పడమానపురం, యెమ్మర్ల, పొందూరు, చీపురుపల్లి; విశాఖపట్నం జిల్లా: విజయనగరం, భీమునిపట్నం విశాఖపట్నం-1, విశాఖపట్నం-2 జామి. శృంగవరపుకోట, పరవాడ.

తూర్పు గోదావరి జిల్లా: ఎల్లవరం (షెడ్యూల్ జాతులు) జూరుగుపూడి, రాజమండ్రి. అనపర్తి, రామచంద్రపురం. (షెడ్యూల్డు జాతులు).

పశ్చిమ గోదావరి జిల్లా : కొవ్వూరు. పోలవరం; కృష్ణాజిల్లా: పెనమలూరు నిమ్మకూరు అవనిగడ్డ, గుంటూరుజిల్లా: కూచినపూడి. రేపల్లె వేమూరు. దుగ్గిరాల, చిలకలూరిపేట నరసరావుపేట. వ్రత్తిపాడు, గురజాల. మాచెర్ల ఎనుకొండ.

కాశ్మీర్‌లో పోలింగ్ ఏర్పాట్లు సమాప్తి

శ్రీనగర్, ఫిబ్రవరి 16— జమ్మూ, కాశ్మీర్‌లో 21 వ తేదీన పోలింగ్ జరపడానికి ఏర్పాట్లు అన్నీ దాదాపు పూర్తి అయినవి.

రాష్ట్రంలో రెండు వేల కేంద్రాలకు పైగా నెలకొల్పబడినాయి. ఒక్క కాశ్మీర్ లోయలోనే 950 పోలింగ్ కేంద్రాలు వుంటాయి.

పోలింగ్ అధికారులు, తదితర ఉద్యోగులు మొత్తం 10 వేలమంది ఈ పోలింగ్ కేంద్రాలను నిర్వహిస్తారు.

కొత్త బ్యాలట్ పెట్టెలు. బ్యాలెట్ పత్రాలు, వోటర్ల జాబితాలు ప్రిసైడింగ్ ఆఫీసర్లకు పంపబడినవి.

బీహార్‌లో పోలింగ్

పాట్నా, ఫిబ్రవరి 16— బీహార్ రాష్ట్రంలోని 84 అసెంబ్లీ స్థానాలకు, వాటికి సంబంధించిన పార్లమెంటరీ నియోజక వర్గాలలో నిన్న ఉదయం పోలింగ్ ఆరంభమైంది.

రాష్ట్ర రాజధాని పాట్నాలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలవద్దకు గంటముందుగా వచ్చి బారులు తీర్చారు.

పాట్నా తూర్పు, పాట్నా పశ్చిమ, పాట్నా దక్షిణం నియోజక వర్గాలలో పోలింగ్ చురుకుగా సాగుతున్నట్టు వార్తలు అందాయి.

పాట్నా పశ్చిమం నియోజక వర్గంనుంచి ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ పోటీ చేస్తున్నారు.

పాట్నా దక్షిణం నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి సహాయ్‌కి పుడీఘజయము చెప్పబడుతున్న పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ రామ్ లఖన్‌సింగ్ యాదవ్ పోటీ చేస్తున్నారు.

మణిపూరులో

ఇంఫాల్, ఫిబ్రవరి 16— మణిపూరులోని వివిధ ప్రాంతాలలో నిన్న పురదయం పోలింగ్ ప్రారంభమయింది.

మొత్తం 600 పోలింగ్ కేంద్రాలు ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభించబడినాయి.

నిన్న 20 అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నది.

మలేసియా, థాయిలాండ్, కొరియా, సిలోన్ మొదలైన దేశాలకు చెందిన పత్రికా రచయితలు ఢిల్లీలో చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం (ఎడమ నుంచి రెండవ వ్యక్తి)ను కలుసుకుని ఆయనతో నాలుగు జనరల్ ఎన్నికల విషయాలను చర్చిస్తున్న దృశ్యం

దేవునిపైనే భారం మోపిన అభ్యర్థులు

భోపాల్, ఫిబ్రవరి 16— మధ్యప్రదేశ్ విధాన సభకు పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు తమ విజయం కోసం పూర్తిగా దేవునిపైనే ఆధారపడ్డారు

వీరిద్దరు దెన్వా నియోజకవర్గం నుంచి ఒకరితో మరొకరు పోటీ చేయడమేగాక మరి నలుగురు ప్రత్యర్థులను కూడా ఎదుర్కొంటున్నారు.

ఈ ఇద్దరిలో ఒకరు జనసంఘం అభ్యర్థి శ్రీ భవానీశంకర్ తివారి. రెండవవారు ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ముకుందలాల్ డూబే.

శ్రీ తివారి గత 15 రోజులుగా నత గడిలోనే కూర్చుని ఇష్టదైవాన్ని ప్రార్థిస్తున్నాడు.

శ్రీ డూబే తనను ఎన్నికలలో పోటీ చేయవలసిందిగా కృష్ణభగవానుడు చెప్పాడని, తన జయం కోసం పని చేయవలసిన బాధ్యత ఆ దేవునిదేనని అందరితో చెబుతున్నాడు.

ఇంతకు మునుపాగా ఈ యిద్దరు అభ్యర్థులు ఎట్టి ప్రచారాన్ని సాగించలేదట. ఈ నియోజకవర్గంలో పోలు వారంనాడు పోలింగ్ జరుగనున్నది.

బీదర్‌లో బాష్పవాయువు ప్రయోగం

దుకాణాల లూటీకి దారితీసిన ఇరువర్గాల సంఘర్షణ

బెంగుళూర్ ఫిబ్రవరి 16—బీదర్‌లో నిన్న మధ్యాహ్నం రెండు వర్గాలు ఘర్షణ పడి దుకాణాలు దోచుకొనడం ప్రజలపై రాళ్ళు రువ్వడం ప్రారంభించగా పోలీసులు వారిని చెదర గొట్టడానికి బాష్పవాయువును ప్రయోగించారు.

పరిస్థితులు అధ్యాస్తం కాకుండా జిల్లా మేజిస్ట్రేటు, పోలీస్ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారు. గుల్బర్గ నుంచి అదనంగా పోలీస్ సిబ్బంది తెప్పించ బడింది. పరిస్థితులు అదుపులో ఉన్నాయి.

మిజోలతో సంఘర్షణలో భద్రతా దళాలకు చెందిన 12 మంది సైనికుల మృతి

షిల్లాంగ్, ఫిబ్రవరి 16—

మిజో కొండ ప్రాంతంలోని లంగ్‌లే సబ్ డివిజన్‌లో ఒకచోట గత శుక్రవారం మిజో విద్రోహులతో జరిగిన ఒక సంఘర్షణలో భద్రతా దళాలకు చెందిన 12 మంది మృతిచెందారు మరికొందరు గాయపడ్డారు.

ఆటోమేటిక్ ఆయుధాలు ధరించి కొండపు మిజోలు పక్కాయివద్దగల మన గస్తీదళంపై దాడిచేసి, అనేక దిక్కులనుండి కాల్పులుసాగించారనిన్నటికి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

వెంటనే మన భద్రతా దళాలవారు తమ స్థావరాలలో నుంచి ఎదురుకాల్పులు సాగించారు. దాదాపు గంటపాటు జరిగిన ఈ సంఘర్షణలో అనేకులు మిజోలు కూడా మరణించి వుండవచ్చు. గాయపడడం జరిగింది.

విద్రోహులు తమ పక్షానికి చెందిన మృతదేహాలను, క్షతగాత్రులను తీసుకొని అదుపులోనికి పారిపోయారు.

చనిపోయిన భద్రతా దళాల సభ్యులవద్ద నుంచి మిజోలు రైఫిల్స్ తీసుకొని పారిపోయారని కూడా ఈ వార్తలు తెలియజేశాయి.

పోలింగ్ అధికారులకు ఎలుగు బంట్లు స్వాగతం

గోవి(కోయంబత్తూరు జిల్లా)ఫిబ్రవరి 16— దుర్గం ప్రాంతంలో పోలింగ్ డ్యూటికై వెళ్ళిన ఇద్దరు అధికారులు మొన్న సాయంత్రం ఎలుగు బంట్ల ఇంట దాడి నుంచి అదృష్టవశాత్తు తప్పించుకొని బయట పడినారు.

వీరిద్దరు తమ జీపును వదలి ఒక చెట్టెక్కి ఆ ఎలుగు బంట్లు వెళ్ళిపోయే వరకు కొన్ని గంటలు కూర్చున్నారు. ఆ క్రోధలో వారికి కొన్ని అడవి ఏనుగులు కూడా కన్పించాయి. కాని వానివల్ల వారికి ఎట్టి నష్టంకలుగ లేదు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

ఇండియా, రష్యాలమధ్య సహకారానికి ఉభయదేశాల శాస్త్రజ్ఞుల అంగీకారం

మాస్కో, ఫిబ్రవరి 16—

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విషయంలో రెండు దేశాలు విస్తృత ప్రాతిపదికపై సహకరించుకొనే విషయమై సోవియెట్ శాస్త్రజ్ఞులతో భారత అణుశక్తి సంస్థ ప్రతినిధివర్గం జరిపిన చర్చలు ఆశాజనకమైనవి

భారత ప్రతినిధివర్గం నాయకులు డాక్టర్ విక్రమ్ సారాభాయి. ప్రధాన కార్యదర్శి అణుశక్తి వ్యవహారాలు నిర్వహిస్తున్న శ్రీ ఎన్. శ్రీనివాసన్ ఈ వరకే సోవియెట్ ఉన్నత శాస్త్రవేత్తలను కలుసుకొన్నారు.

డాక్టర్ సారాభాయి నిన్న సోవియెట్ సైన్సు అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ వెల్డిష్‌ను కలుసుకొన్నారు.

సోవియెట్ శాస్త్రీయ ప్రతినిధి వర్గతో తాను ఇండియా సందర్శించలేక పోయినందుకు ప్రొఫెసర్ వెల్డిష్ విచారం వ్యక్తం చేశారని డాక్టర్ సారాభాయి చెప్పారు. ఇండియా సందర్శించాలని తాను అకుంఠిత చెందుతున్నట్టు ఆయన చెప్పారు.

డాక్టర్ సారాభాయి సోవియెట్ అణుశక్తికి సంబంధించిన అధికారులను కలుసుకొన్నారు.

డాక్టర్ సారాభాయి, శ్రీ శ్రీనివాసన్ ఇక్కడ భారతీయ జర్నలిస్టులతో ప్రసంగిస్తూ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే విషయంలో రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం వుండాలన్న ప్రతిపాదనకు సోవియెట్ యూనియన్ సుముఖత వ్యక్తం చేసినదని తెలియజేశారు.

ఓటింగ్ పట్ల కామరాజ్ వృద్ధమాత ఆసక్తి

విరుదునగర్ (మద్రాసు) ఫిబ్రవరి 16— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వృద్ధమాత శ్రీమతి శివకామి అమ్మాళ్ నిన్న మధ్యాహ్నం తన సుమారైన శ్రీమతి నాగమ్మాళ్‌ను వెంట నిడుకొని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు చేసింది ఆమె వయస్సు ఆనవత్సరాలు.

680 పోలింగ్ కేంద్రానికి నడచి వెళ్ళడానికి శక్తురాలైనందున ఈ మారైను వెంట నిడుకుని ఆమె పోలింగ్ కేంద్రానికివెళ్ళి ఓటు చేసింది.

నిజాం తగల కండక్టరుకు అవార్డు

నాగర్‌కోయిల్, ఫిబ్రవరి 16— శ్రీ కాలప్ప పిళ్ళై అను ఒక బస్టాండ్ బస్సు కండక్టర్ విజాయితీతో వ్యవహరించినందుకు 101 రూపాయల బహుమానం పొందాడు.

మొన్న ఒక శ్రీ రామనాథ్ మంచి తిరువనంతపురానికి బస్టాండ్ బస్సులో ప్రయాణం చేసి నప్పుడు ఒక పంచిని విడిచిపెట్టి వెళ్ళిందట. అందులో ఏడు వేల రూపాయల విలువగల నగలు వున్నాయట.

శ్రీ కాలప్పపిళ్ళై ఆ పంచిని భద్రంగా నాగర్‌కోయిల్‌లోని జిల్లా క్రిస్టోఫర్ సూపరింటెండెంట్‌కు అప్పగించాడు.

కేరళలోని మైనార్ ప్రాంతం అతివాదులు దాన్ని నేరరహిత విధానంపట్ల విరసగా ఆందోళనను సాగించ గలమని బెదరించినట్టు మనన్‌లోడి వార్త.

మీరట్ సమీపంలో కాంగ్రెసు కార్యకర్తలపై రాళ్ళు: ముగ్గురికి గాయాలు

మీరట్, ఫిబ్రవరి 16— ఇంగోలి రాజపురా, శేఖర గ్రామాలలో నిన్న కొందరు రాష్ట్రవ్యాప్త సంఘటనలో ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు గాయపడ్డారు. వారి వాహనం కూడా ధ్వంసంచేయడం జరిగింది.

అయితే ఆ ప్రాంతాలలో పోలింగ్ మాత్రం నిర్విఘ్నంగా కొనసాగింది.

మీరట్ సిటీ. మీరట్ కంటోన్మెంట్ హస్నాబాద్ రోహతీ అసెంబ్లీ నియోజకవర్గాలలో నిన్న పోలింగ్ పరిసమాప్తమయింది.

నర్సాపురం మున్సిపాలిటీ

ప్రకటన

ది 9—2—67 నెం. తీర్మానమునందు నర్సాపురం మున్సిపల్ కౌన్సిలువారు మార్కెట్టునందు వసూలుచేసుకొను సుంకములలో కొన్నిటిని ఈ క్రింది ప్రకారము మార్పుచేసినారు గావ తెలియపరచడమైనది.

నోటిఫికేషను షెడ్యూలు "బి" లో మార్పు చేయబడిన అయిటములు.

నెం.	వస్తువుల వివరములు	ప్రస్తుతమున్నవి రేటు	మార్పు చేయబడినరేటు
		రూ. పై.	రూ. పై.
1	కూరగాయల గంప, తట్ట లేక బుట్ట 1కి	0-12	0-15
2)	కూరగాయల కావిడి 1కి	0-25	0-30
4)	నూనిదికాయ లేక నూనిదివండ్లు, నారింజ, బత్తాయి, సపోటా, తమాలావలం, నవన, పంపరపనస, కాటిఆకుల బుట్ట 1కి లేక బస్తా 1కి	0-25	0-50
6)	అన్ని యితర రకముల పలములు కావిడి 1కి లేక బస్తా 1కి	0-35	0-50
8)	ఆకుకూరల మోపు 1కి	0-09	0-10
14)	చెరుకు గానుగ 1కి	0-37	0-50
27)	బొగ్గుల బస్తా 1కి లేక బుట్ట 1కి	0-03	0-05
28)	కాటి ఆకుల చావ కట్ట కి	0-09	0-10
32)	కాటి ఆకుల మోపు 1కి	0-09	0-10
33)	కాటి ఆకుల కావిడి 1కి	0-14	0-20
40)	పెద్దై దుకాణమునకు (కాళ్ళు సాపు చుట్టి రోజుకి)	0-09	0-12
41)	చిల్లరకు చు॥ గు॥ కి రో॥ 1కి	0-09	0-10
43)	డ్రాయిరు, టీరువా, మడత మంచములు, మైనం తొట్టెలు, గుమ్మములు, కిటికీలు, కర్రపెట్టెలు, కర్రసామానులు పెద్దకొట్రీ 1కి	0-37	0-50
46)	ఆకులపాకులు పొత్తర 1కి	0-09	0-10
48)	ఇత్తడ్లు, జంతికలు, పుల్ల అట్లు, పెనరట్లు, పునుకులు, వడలు, జీళ్ళు మొదలగు తినుబండారములుగాని, ప్యాన్సీ వస్తువులుగాని చు॥ గు॥ 1కి	0-09	0-10
49)	పచ్చిచేపలు చిన్నతట్ట, చిన్న బుట్ట చిన్న గంప, చిన్న పుటిక లేక చిన్నబుంగ	0-09	0-10
50	పచ్చిచేపలు పెద్దబుంగ, పెద్దగంప, పెద్ద తట్ట, పెద్ద బుట్ట 1కి	0-16	0-20
51)	పచ్చిచేపలు కావిడి 1కి	0-37	0-40
52)	ఎండు చేపలు చిన్నతట్ట, చిన్నబుట్ట, చిన్న గంప, చిన్న పుటిక లేక చిన్న బుంగ	0-09	0-10
56)	ఎండుచేపలు పెద్దబుంగ, పెద్దగంప, పెద్ద తట్ట, పెద్ద బుట్ట 1కి	0-16	0-20
54	ఎండుచేపలు కావిడి 1కి	0-37	0-40
63	అపరాలు, ముడిసరుకులు, ఎంచడార, పల్లం, చింతపండు, ఎండుమిర్చి బస్తా 1కి	0-37	0-40
	మూట 1కి	0-19	0-20

మిగిలిన అయిటములకు మార్పు లేదు.

(సం) యస్. సీతా మయ్య.
పెద్ద టి.

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

ఈ కింద వివరించిన వస్తువులు చేయడానికై పైవెక కొనుగోలు సంస్థ, ఆహారశాఖ, వర్సెస్ చీఫ్ కైరెక్టర్ చే ధ్యాదేట్స్ సాయంత్రం మూడు గంటలవరకు టెండర్ల కోరబడుతున్నవి.

1. టెండరు 24/10/67 పర్ III న్యూ అన్ 27-2-1967. ఎ. ఎస్. పి. స్పెసిఫికేషన్ నెం. 44, 45, 47 & 113 అనుసరించి పేర్కొంటూ 4800 మెట్రిక్ టన్నుల పప్పు (బోరీ అండ్ స్ప్లిట్).

2. టెండర్ నెం. 24/2/67 పర్ III న్యూ అన్ 7-3-1967 ఎ. ఎస్. పి. స్పెసిఫికేషన్ నెం. 46 అనుసరించి పేర్కొంటూ 15 మెట్రిక్ టన్నుల డాల్ మూంగ్.

అయిటం 1 నెం 5-4-67, అయిటం 2 నెం 4-4-67 తేదీకి స్టోర్సును పూర్తిగా సరఫరాచేయవలసిన. ఒకటవ అయిటం టెండరు పారం ఖరీదు పది రూపాయలు. రెండవ అయిటం టెండరు పారం ఖరీదు అయిదు రూపాయలు (తిరిగి చెల్లింపబడదు) టెండరు ఫారానికై సగటుగానాని లేక మని ఆర్డర్ ద్వారానాని డబ్బు పంపవచ్చును. ఇతర వివరాలకై 15-2-1967 వ తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి. రాష్ట్ర ప్రభుత్వంచే ఎగుమతులు నిషేధించబడిన దేశాలనుంచి వచ్చే అపర్తు అంగీకరించబడదు. DA-27 (224)/66

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

నరసాపురం మునిసిపాలిటీ

1967-68 సంవత్సరానికి నర్సాపురం మునిసిపాలిటీ యాజమాన్యములో నున్న రోజువారీ మార్కెట్టు, పప్పుగడ్డి బజారు, ఇంతు వధశాలలో ఫీజు వసూలుచేసుకొనే హక్కు, కాట్లస్టాండులో పేడ, చెత్త ప్రోగు చేసే కొనేహక్కు, మరియు నెలవారీ అద్దెలు మీద పొర్కుస్టాల్సు, మాంసము దుకాణములు అద్దెకు తీసుకొనే హక్కుల

96 లోకసభ, 754 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ పరిసమాప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—

వారం రోజులపాటు జరుగుతున్న జనరల్ ఎన్నికలలో నేడు 96 లోకసభ నియోజకవర్గాలు, 754 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ పూర్తి అయింది

నలుగురు కేంద్ర మంత్రులు శ్రీ వై. బి. చావన్, శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ సంజీవయ్య పోటీచేస్తున్న నియోజకవర్గాలలో ఈ రోజు పోలింగ్ ముగిసింది

నేడు పోలింగు పూర్తిఅయిన నియోజకవర్గాలనుంచి పోటీ చేస్తున్న వారిలో మాజీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి, పెట్రోలియం, రసాయనికాల స్టేట్ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్, మద్రాస్ పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఉన్నారు.

నేడు పోలింగ్ ముగిసిన నియోజకవర్గాలలోగల ప్రతి పక్షాల సభ్యులు శ్రీ నాథ్ పాయ్-పి ఎస్.పి, శ్రీ నర్ దేశాయి మితవాద కమ్యూనిస్టు, శ్రీ సి.ఎన్.అన్నాదురై-డి.ఎం.కె. నాయకుడు, శ్రీ సి.సి.దేశాయి స్వతంత్ర పార్టీ ఉన్నారు.

ఇంకా శ్రీ కామరాజ్ దీహార్, గుజరాత్ మహారాష్ట్ర, మద్రాస్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు. యు.పి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు, మహారాణి గాయత్రీదేవి, తమిళ పిలింనటుడు ఎం. జి. రామచంద్రన్ పోటీచేసే నియోజకవర్గాలలో కూడా పోలింగ్ ముగిసింది.

ఎన్నికల సంఘర్షణలలో పది మందికి గాయాలు

శ్రీనగర్ జిల్లాలో

శ్రీనగర్, ఫిబ్రవరి 15—శ్రీ నగర్ జిల్లాలో నిన్న రెండు చోట్ల జరిగిన ఎన్నికల సంఘర్షణలలో అయిదుగురు స్త్రీలతో సహా పది మంది వ్యక్తులు గాయపడినట్టు అధికారికంగా అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

రెండింటిలో ఒక సంఘర్షణ ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో వున్న బాద్గం వద్ద జరిగినదని, ఒక రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలమని చెప్పబడుతున్న కొందరు వ్యక్తులు ఒక ప్రయాణీకుల బస్సును ఆపి, దానిపై రాళ్ళు రువ్విన ఫలితంగా ఏడుగురికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ఇక్కడ నుంచి 14 మైళ్ళ దూరంలో వున్న మగంలో జరిగిన మరొక సంఘటనలో కొంత మంది వ్యక్తులు ఒక కారుపై రాళ్ళు రువ్వారని. ఫలితంగా డ్రైవరుతో సహా ఇద్దరు గాయపడ్డారని తెలుస్తుంది.

పర్లాకిమిడి నియోజకవర్గం అభ్యర్థి మృతి

భువనేశ్వర్, ఫిబ్రవరి 15 - ఒరిస్సాలోని పర్లాకిమిడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ సుందరపాణిగ్రాహి గత రాత్రి మరణించారు.

వీరి మరణకారణం ఏమిటో తెలియరాలేదు. వీరుకాక ఈ నియోజకవర్గం నుంచి మరొక ఆరుగురు అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

ఈ అభ్యర్థి మృతివల్ల పర్లాకిమిడి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నిక వాయిదా పడి, తిరిగి కొత్తగా జరగవలసి వస్తుంది. పార్లమెంటు సీటు ఎన్నిక మాత్రం యథాప్రకారం జరుగుతుంది.

పోలింగ్ ఉద్యోగుల బృందంపై నాగ దుండగుల దాడి

ఇంఫాల్, ఫిబ్రవరి 15— తెంగ్నౌపాల్ సబ్ డివిజన్‌లోని ఒక పోలింగ్ కేంద్రానికి వెడుతున్న పోలింగ్ ఉద్యోగులపై సాయుధ నాగ తిరుగుబాటుదారులు దాడి చేశారని ఇక్కడకు అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

పోలింగ్ ఉద్యోగుల బృందానికి రక్షణగా వెళ్ళిన మణిపూర్ రైఫిల్స్ దళంవారు నాగ తిరుగుబాటు దారులపై బదులు కాల్పులు జరిపారు. పరస్పరం కాల్పులు జరుపుకోవడం కొన్ని గంటలపేపు జరిగింది.

అనంతరం పోలింగ్ ఉద్యోగులు చాక్ ఏక్‌రాంగ్‌కు తిరిగి వచ్చారు.

ఉభయ పక్షాలలోను ఎవ్వరూ మరణించినట్టు వార్త అందలేదు.

మధ్యప్రదేశ్‌లో కొన్నిచోట్ల ఉద్రిక్తత

భోపాల్, ఫిబ్రవరి 15— మధ్యప్రదేశ్‌లోని సిధీ, జబల్పూర్ జిల్లాలలో వున్న చుర్హాట్, కటాంగి అసెంబ్లీ నియోజకవర్గాలలో నేడు పోలింగ్ ప్రారంభం కావడానికి పూర్వం ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడినట్టు వార్తలు అందినవి.

ఎన్నికల నిబంధనల ప్రకారం నేడు పోలింగ్ జరుగుకున్న 5 నియోజకవర్గాలలోను నిన్ననే ప్రచార కార్యక్రమం నిలిచిపోయింది.

కాని అభ్యర్థుల తరపున కొందరు ఇంటింటికి వెళ్ళి ఓటర్లనుమాత్రం కలుసుకున్నారు.

కడగా శనివారంనాడు శ్రీమతి వాజ్‌పాయ్‌పై దౌర్జన్యం జరిగినందున చుర్హాట్‌లో ఉద్రిక్తత నెలకొన్నట్టు తెలుస్తున్నది.

పెళ్ళి ఊరేగింపులో ఎన్నికల ప్రచారం

జైపూర్, ఫిబ్రవరి 15— ఎన్నికల ప్రచారానికి లౌడ్‌స్పీకర్లు, ఊరేగింపులు నిషేధించడంతో ఒకపార్టీ కార్యకర్తలు తమ పార్టీ ప్రచారానికి వినూత్న పద్ధతి అవలంబించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ ఒక పెళ్ళి ఊరేగింపు జరుగుతుండగా ఆ కార్యకర్త తన పార్టీ ఎజెండాన్ని చెబూతి ఆనందనృత్యం చేశాడు.

పెళ్ళి ఊరేగింపులో వరుడు గుర్రంపై ఊరేగుతుండగా ఆ యువకుడుముందు ఆనందనృత్యంచేస్తూ వెళ్ళాడు. ఆ ఊరేగింపును, ఆ నృత్యాన్ని కొన్నివందల మంది ప్రజలు తిలకించారు.

ఓట్ల సంపాదనకు గోధుమలు

అంబాలా, ఫిబ్రవరి 15-ఓటులాగడానికై హిరోడ్ పూరి జిల్లాలోని ఒక గ్రామీణ నియోజకవర్గంలో పోటీచేస్తున్న అభ్యర్థులు చౌకధరలకు గోధుమను అమ్ముతున్నారు.

గోధుమ ధర మణుగురు 30 నుంచి 50 వరకుఉండగా ఇక్కడ రు 14 కే వీరు అమ్ముతున్నారు.

రాజకోట రెండవ అసెంబ్లీ నియోజకవర్గంలో దౌర్జన్య వర్తనను అరికట్టడానికి తక్షణ చర్యలను గైకొనాలని సిటీకాంగ్రెసు కమిటీ అధికారులను కోరింది.

జి. ఎల్. నందా, రామేశ్వరానంద్‌లు

పొరుగు నియోజకవర్గాల నుంచి పోటీ

చండీగఢ్, ఫిబ్రవరి 15— కడచిన నవంబరు ఏడవ తేదీన ఢిల్లీలో జరిగిన సంఘటనల సందర్భంలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చిన శ్రీ జి. ఎల్. నందా, స్వామి రామేశ్వరానంద్‌లు ఈ ఎన్నికలలో ప్రక్కప్రక్క నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు.

హరియానాలోని పై తాల్ నుంచి శ్రీ నందా, కరనల్ నుంచి శ్రీ రామేశ్వరానంద్‌లు పోటీచేస్తున్నారు.

నవంబరు ఏడవ తేదీన ఢిల్లీలో గోవధ నిషేధోద్యమం ప్రదర్శనలో స్వామి రామేశ్వరానంద్ ప్రసంగించినతర్వాతనే ప్రదర్శకులు దౌర్జన్యవర్యకు దిగడం, అదుపుతప్పిన సమర్థంగా ఎదుర్కొనలేదని విమర్శలు రావడంవల్ల హోంమంత్రివదవికి శ్రీనందా రాజీనామా యివ్వడం జరిగింది.

హైదరాబాద్‌లో ఏడుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15— ఎన్నికల సందర్భంగా అలజడిని సృష్టిస్తున్నందుకు నేటి మధ్యాహ్నానికి నగరంలోని వివిధ ప్రాంతాలలో ఏడుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ ఏడుగురిలో ఇద్దరు కాంగ్రెసుకు, ఇద్దరు ఎస్. ఎస్.పి.కి, ఇద్దరు మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ చెందినవారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇది మినహాయిస్తే పరిస్థితి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఇండో ఇస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా జరిగాయి.

కర్నూలు జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం

నందికొట్కూరు, ఫిబ్రవరి 16— ఆంధ్రప్రాంతంలో విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మెవల్ల కర్నూలు జిల్లాలోని పెక్కు నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారానికి తీవ్రంగా అంతరాయ మేర్పడింది.

ఈ నెల 12, 13 తేదీలలో కర్నూలు పట్టణంలోను, పెక్కు ఇతర గ్రామాలలోను విద్యుచ్ఛక్తి సరఫరా లేనందున లౌడ్‌స్పీకర్లు లేకుండానే వివిధ పార్టీలవారు సభలు జరుపుకొనవలసివచ్చింది.

నల్గొండ జిల్లాలో అయిదు నియోజకవర్గాలలో పోలింగ్

భువనగిరిలో హెచ్చుశాతం పోలైనట్టువార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15 —

నల్లగొండ జిల్లాలోని అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగు చురుకుగా జరిగింది ఈ జిల్లాలో అతివాద, మితవాద కమ్యూనిస్టు కాంగ్రెసు, ఇతర ప్రతిపక్ష అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ జరుగుతున్నది.

భువనగిరి, ఆలేరు, రామన్నపేట, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాలలో నేడు పోలింగు జరిగింది.

నల్గొండలో కంటె భువనగిరిలో ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యాయి.

ఈ రెండు పట్టణాలలోను 60-70 శాతం వరకు ఓట్లు పోలుకాగా, గ్రామీణ ప్రాంతాలలో 50 నుంచి 60 శాతంవరకు మాత్రమే ఓట్లు పడ్డాయి.

మునుగోడు నియోజకవర్గానికి చెందిన లేగెడ్డ గ్రామంలో 50 మంది అశక్తులయిన ఓటర్లు తమ ప్రతినిధుల సహాయంతో ఓట్లు వేశారు. ఒకే గ్రామంలో అశక్తులు ఇతరుల సహాయంతో ఓట్లు వేసినవారి సంఖ్య ఇంత ఎక్కడా లేదు.

ఓట్లు వేయడం ఇది నాల్గవ సారిఅయినా వోటర్లకు తమకునచ్చిన అభ్యర్థికి బ్యాలెట్ పేపర్ పై ఎలా ముద్రవేయాలో, లేక బ్యాలెట్ పేపర్‌ను ఎలా మడవాలో వివరించి చెప్పడంలో పోలింగు ఆఫీసర్లకు పెద్ద సమస్య అయింది.

ఒక పోలింగ్ కేంద్రంలో ఒక స్త్రీ అసెంబ్లీ ఓట్ల కోసం ఏర్పాటుచేసిన గదిలో బ్యాలట్ పేపరుపై గుర్తుపెట్టడానికి నిరాకరించింది. అయితే పార్లమెంటు అభ్యర్థి కోసం కేటాయించినగదిలో అలాచేయడానికి అనుమతించిన మీదటనే ఆమె బ్యాలట్ కాగితంపై ముద్రవేసింది.

భువనగిరి పట్టణంలో అంధుల ఓటింగ్

భువనగిరి పట్టణంలో నలుగురు అంధులు తమ ఓట్లను వేశారు.

ఉదయం పొడుగాటి "క్యూ"లు వున్నప్పటికి సాయంకాలానికి క్రమంగా సన్నగిల్లాయి. అయితే ఓటింగ్ మాత్రం నెమ్మదిగా సాగింది.

పట్టణాలలో కూడా ఒక్కొక్క ఓటరు తన ఓటు వేయడానికి మూడు నిమిషాల కంటె ఎక్కువకాలం తీసుకొన్నాడు.

ఈ జిల్లాలో అనేక పోలింగు కేంద్రాలలో పురుషులతో పాటు స్త్రీలు కూడా సమాన సంఖ్యలో ఓటింగులో పాల్గొన్నారు.

అనేకమంది స్త్రీలు పర్దాలలో ఉదయమే ఓట్లు వేయడానికి వచ్చారు.

ఎలాటి సంఘటనలు జరగకుండానే పోలింగ్ శాంతియుతంగా జరిగింది.

కూలీలు ఎక్కువగా చెరకు నరకడానికి కోస్తా జిల్లాలకు వెళ్ళడం వల్ల కొన్నిచోట్ల పోలింగ్ తక్కువగా జరిగింది.

జంటనగరాలలో పోలింగ్ విశేషాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15— 84 సంవత్సరాల వయస్సుగల మాజీ నిజాం పాలకుడు మీర్‌ఉస్మాన్ అలీఖాన్‌గాని, ఆయనకు గల 40 మంది భార్యలుగాని నేడు తమ ఓట్లను వేయలేదు. మహరాజ్‌గంజ్ నియోజకవర్గంలో వీరికి ఓట్లు గలవు.

కింగ్ కోఠి రాజప్రాసాదానికి 200 గజాల దూరంలోవున్న లా కాలేజిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

నిజాం పెద్ద భార్య నేక్‌బల్ బేగం వయస్సు 74 సంవత్సరాలుకాగా చిన్నభార్య అహ్మదున్నీసాబేగం వయస్సు 50 సంవత్సరాలు.

నైజాం మాజీ పాలకుని అంతఃపురానికి చెందిన 96మంది సభ్యులలోఒక్కరూ ఓటు వేయలేదు.

నిజాంగాని, ఆయనకుటుంబానికి చెందిన మరెవ్వరుగాని ఇంతవరకూ ఏ ఒక్క జనరల్ ఎన్నికలలోను ఓటు చేయలేదట.

వాస్తవానికి అభ్యర్థులుకూడా ఎవ్వరూ రాజభవనంలో ఓట్లను ఎప్పుడూ అర్థించలేదు.

* * * *

బేగంపేటలోని ఒక పోలింగ్ కేంద్రంలో నేటి ఉదయం శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆయన సతీమణి మొట్టమొదటిగా ఓట్లు వేశారు.

ఈ పోలింగ్ కేంద్రం కార్మికమంత్రి శ్రీ వి.వి గురుమూర్తి అధికార నివాసానికి పూర్తిగా ఎదురుగావున్నది. శ్రీ గురుమూర్తి హైదరాబాద్ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

యార్క్- ఆర్సి విషన్ డాక్టర్ ఎఫ్. డి. కాగన్ ఫిబ్రవరి 17 వ తేదిన ఇండియాకు రానున్నట్టు కొట్టాయం వార్త.

ఫిబ్రవరి 15 న ఢిల్లీలోని ఆమె నివాసభవనంలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ కలుసుకుని పరామర్శించారు

మొదటిరోజు పోలింగ్‌లో 80 లక్షలమంది ఓటర్లు పాల్గొన్నట్టు అంచనా

హైదరాబాద్, ఫిబ్రవరి 15—

నాలుగవ జనరల్ ఎన్నికలలో ప్రథమ దశ నేడు ముగిసినది

ఆంధ్ర ప్రదేశ్‌లో మూడు రోజులు జరిగే పోలింగ్ కార్యక్రమంలో నేడు మొదటి రోజున 110 అసెంబ్లీ నియోజకవర్గాలలోను, 11 లోకసభ స్థానాలలోను పోలింగ్ ముగిసింది.

ఈ నెల 18 వ తేదీన, 21 వ తేదీన ఇంకా రెండు దశలలో పోలింగు జరగవలసి వున్నది.

నేడు జరిగిన పోలింగ్‌లో 80 లక్షల మంది ఓటర్లు పాల్గొన్నారు. ఈ సంఖ్య రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో దాదాపు 40 శాతం.

491 మంది అభ్యర్థులు (76 మంది లోకసభ స్థానాలకు మిగిలినవారు అసెంబ్లీ స్థానాలకు) నేడు పోలింగ్ ముగిసిన నియోజకవర్గాలలో పోటీ చేశారు.

9400 పోలింగ్‌కేంద్రాలలో నేడు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది

జంటనగరాలలో పోలింగ్‌కొన్ని ప్రాంతాలలో చురుకుగాను కొన్నిప్రాంతాలలోమంద కొడిగాను జరిగింది. అనధికార అంచనా ప్రకారం కొన్ని కేంద్రాలలో 40శాతం మరి కొన్నిచోట్ల 80 శాతం ఓట్లు పోలయ్యాయి.

నర్సాపురంలో పెద్ద మెజారిటీతో కాంగ్రెసు నెగ్గే సూచన

("ఆంధ్రజ్యోతి" విశేషరి)

నర్సాపురం, ఫిబ్రవరి 15—నర్సాపురం కాలూకాలోని మూడు నియోజకవర్గాలలోను ఉదయంపూట పోలింగు మందకొడిగా జరిగింది.

సాయంకాలానికి మూడు నియోజకవర్గాలలోను 75 శాతం ఓట్లు పోలుఅయాయి.

ఈ ఎన్నికలలో పయోవృద్ధులు, గుడ్డివారుకూడా పాల్గొనడం ఒక విశేషం.

నర్సాపురం నియోజకవర్గంలో పోటీ ముఖ్యంగా అతివాద కమ్యూనిస్టుపార్టీకి కాంగ్రెసు పార్టికి మధ్య జరిగింది.

మితవాద కమ్యూనిస్టుపార్టీ, తదితర ఇండిపెండెంటు అభ్యర్థులు నామమాత్రంగా ఎన్నికలలో పాల్గొన్నట్టు కనిపించింది.

నర్సాపురం పట్టణంలోను, మొగల్తూరు పిర్కాలోను కాంగ్రెస్ అభ్యర్థికి ఎక్కువగా ఓట్లు పోలయినట్టు తెలియవచ్చింది.

స్థానిక న్యాయవాదులు మితవాదకమ్యూనిస్టుల సహాయ సహకారంతో ఎన్నికలలో పోటీ చేసిన శ్రీపాద లక్ష్మీ నరసింహంకు నర్సాపురం పట్టణంలోను, నియోజకవర్గంలోని ఇతర గ్రామాలలోను కొద్దిపాటిగా ఓట్లు పోలయినట్టు తెలియవచ్చింది.

కాంగ్రెస్ అభ్యర్థికి గత ఎన్నికలలో పదివేల ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈ ఎన్నికలలో గతంకంటె ఎక్కువ మెజారిటీతో నెగ్గే సూచనలు కానవస్తున్నాయి.

మార్క్సిస్టు కమ్యూనిస్టుకు కాజపిర్కాలో అధికంగా ఓట్లు పోలయినట్టు తెలుస్తున్నది.

ఈ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

కర్నూలు పట్టణంలో చురుకుగా పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 15— కారు ప్రమాదంలో గాయపడి, స్థానిక జనరల్ ఆస్పత్రిలో వున్న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య తన సతీమణితో కలిసి తమ స్వగ్రామం పెద్దపాడు వెళ్ళి తమ ఓటు వేశారు.

కర్నూలు పట్టణంలోను, చుట్టుప్రక్కల ప్రాంతాలలోను నేడు పోలింగుప్రశాంతంగా జరిగింది. పట్టణంలో 60 శాతం పైగా ఓట్లు పోలయ్యాయి.

కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కొన్నిచోట్ల పోలింగ్ మందకొడిగా వున్నట్టు వార్తలు వచ్చాయి.

డమడమ విమానాశ్రయం ప్రాంతంలో ఫిబ్రవరి 15 వ తేదీ ఉదయం దట్టంగా మంచు క్రమ్మిన కారణంగా విమానం రాకపోకలు నిలిచిపోయినట్టు కలకత్తా వార్త.

ఇంజినీర్ల, శాస్త్రజ్ఞుల మార్పిడి

కొత్త ఒప్పందంపై ఇండియా, అమెరికాల సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లను ఉభయదేశాలు మార్పిడి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్న ఒక కొత్త ఒప్పందంపై ఇండియా-అమెరికాలు మొన్న సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందంపై ఇండియా తరపున శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ శ్రీ ఆత్మారాం, అమెరికా తరపున ఇండియాలోని అమెరికా రాయబారి శ్రీ ఛెస్టర్‌బౌల్స్ సంతకాలు చేశారు.

ప్రస్తుతంవున్న ఒప్పందం కంటె ఈకొత్త ఒప్పందంవల్ల ఉభయదేశాలమధ్య ప్రతిభావంతులైన శాస్త్రజ్ఞుల, ఇంజినీర్ల మార్పిడికి విలుకలుగుతున్నది.

ఇండియాకు సంబంధించినంతవరకు జాతీయ పరిశ్రమల పరిష్కారం నిమిత్తం అప్లయిడ్ సైన్సులలోనిష్ణాతులైనవారి మార్పిడికి ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది.

ఈ మార్పిడి ఈ ఏడాది మార్చి నుంచి ప్రారంభమవుతుంది.

ఈ కార్యక్రమాన్ని సారీనా సమీక్షిస్తారు.

ఈ మార్పిడి కార్యక్రమం ఇండియాలో శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి ఆధ్వర్యంలోను, అమెరికాలో జాతీయ సైన్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలోను నిర్వహింపబడుతుంది.

మీనన్ - బార్వేల పోటీ ప్రాధాన్యం

సోవియెట్ పత్రిక ఇజ్వెస్తియా వ్యాఖ్య

మాస్కో, ఫిబ్రవరి 16— ఈ నాస్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎన్నికల ఫలితం భవిష్యత్తులో ఇండియా ఏ మార్గాన్ని చేపట్టగలదో స్పష్టంచేయగలదని సోవియెట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా మొన్న పేర్కొన్నది.

ఇండియాలోని ఇజ్వెస్తియా విలేకరి బొంబాయి నుంచి పంపిన వార్తలో ఇలా పేర్కొన్నారు:

"మొత్తం భారతదేశం దృష్టి ఈనాడు ఈనాస్య బొంబాయి ఎన్నికపైకేంద్రీకృతమై వున్నది. ఈ ఎన్నికల ఫలితం మొత్తం దేశంలో రాజకీయదోరణులను ప్రతిబింబించగలదు."

(ఇండియా మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కొన్ని వామపక్ష పార్టీలమద్దతులో ఈ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్‌గా, కాంగ్రెసుఅభ్యర్థిగా శ్రీ బార్వే, జనసంఘం అభ్యర్థిగా అగాస్కర్‌లు పోటీ చేస్తున్నారు.)

శ్రీ మీనన్ స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూకు అత్యంత సన్నిహితుడని ఇజ్వెస్తియా పేర్కొన్నది. ఆయన ఈ నియోజకవర్గానికి పదేళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మితవాద పత్తికి లొంగి నాయకులు శ్రీ మీనన్‌కు టిక్కెట్టు ఇవ్వడానికి నిరాకరించారని కూడా ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

కేరళలో స్వతంత్రపార్టి ఎన్నటికీ ప్రేక్షకునాలదని నాయర్ సేవా సంఘం నాయకుడు శ్రీ మన్నాడ్ పద్మనాభన్ అభిభాషించినట్టు ఆలెప్పీ వార్త.

అభ్యర్థులకు ఐక్యవేదిక

గొల్లప్రోలు విద్యార్థులచే

గొల్లప్రోలు, ఫిబ్రవరి 15— మొన్న ఇక్కడ ఐక్య విద్యార్థి కార్యాచరణ సమితి అధ్వర్యాన పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాసనసభ అభ్యర్థులు వారి విధానాలను వివరించుకోవడానికి వారి అంగీకారంతో ఐక్య వేదికను ఏర్పాటు చేశారు. విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ వి. సీతారామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు.

కాంగ్రెసుపార్టీ అభ్యర్థి శ్రీ యాళ్ళ సూర్యనారాయణమూర్తి, కమ్యూనిస్టుపక్షం అభ్యర్థి శ్రీ మొగలి సూర్యారావు వారి రాజకీయపక్ష విధానాలను, గెలిస్తే వారు అనుసరించే పద్ధతులను వ్యక్తిగత జీవిత విశేషాలను పరిదూషణ, నిందారోపణ రహితంగా వివరించారు.

అభ్యర్థుల కాంక్షలవల్ల ప్రజా సార్థి అభ్యర్థి సభకు హాజరు కాలేక పోయారు

అభ్యర్థుల ఇరువురి ప్రసంగాల సమయ పరిశీలనసభలో అభ్యర్థులు కనీస విధులు నిర్వహించడానికి ప్రమాణ స్వీకారంచేస్తూ నూతన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు.

ఎన్నికల: మద్యానికి గిరాకీ

లక్నో, ఫిబ్రవరి 15— ఎన్నికల సమయంలో కాన్పూర్, లక్నో, ఫీరోజ్ షాహదాబాద్, మొరాదాబాద్ మొదలైనచోట్ల కల్లు, సారాలకు గిరాకీ విపరీతమైనది. ఇందువల్ల, ప్రభుత్వానికి అదనంగా రెండు కోట్ల రూపాయల ఆదాయం రాగలదని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. (నా పెన్)

శ్రీ జి. ఎల్. నందా విజయావకాశాలు

కర్నాల్, ఫిబ్రవరి 15-హైతాల్ లోకసభ సీటుకు ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ తర్లోక్‌నాథ్ నేడు మాజీ కేంద్ర హోంమంత్రి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గుల్జారీలాల్ నందాకు అనుకూలంగా పోటీనుంచి విరమించుకున్నట్టు ప్రకటించారు.

ఆయన ఉపసంహరణతో ఈ సీటుకు రంగంలో ఇంకా ముగ్గురు అభ్యర్థులు మిగిలివున్నారు. వారి పేర్లు శ్రీ నందా (కాంగ్రెసు), శ్రీ ఇంద్రసింగ్ (స్వతంత్ర పార్టీ), శ్రీ తర్లోచన్‌సింగ్ (ఇండిపెండెంట్).

శ్రీ నందా విజయావకాశాలు హెచ్చుగా కానవస్తున్నాయి.

ఎన్నికల ఘర్షణలలో ముగ్గురి హత్య, 12 మందికి గాయాలు

తాపలపాడు, గాజులలంక, పందినపల్లిగ్రామాలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15—

ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట నియోజకవర్గంలోని తాపలపాడు గ్రామంలో గత సోమవారం ఈ ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థుల అనుయాయుల మధ్య ఘర్షణజరిగి పన్నెండుమంది గాయపడారు

గాజులలంకలో ఇద్దరు, పందినపల్లిలో ఒకరు హత్యచేయబడ్డారు

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జె. వి. సుగసింగరావు, ఇండిపెండెంట్ శ్రీ రత్నాకరరావు అనుయాయులు పరస్పరం ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఇద్దరు పోలీసు అధికారులకు కూడా గాయాలు తగిలాయి.

గాజులలంకలో ఇద్దరి హత్య

గుంటూరుజిల్లా కొల్లూరుకు మూడుమైళ్ళ దూరంలోగల గాజులలంక గ్రామంలో శ్రీ గాజుల రామశాస్త్రి, గాజుల లక్ష్మీనారాయణ నేటికిరుయుంబసగుచు పోటీచేసిపరినితెలుస్తున్నది. హరిజనవాడలోఓట్లు కొనడంపై ఘర్షణ బయలుదేరినట్టు తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పోలింగ్ ఏజెంటుపై దాడి

సంగారెడ్డి, నియోజకవర్గంలోని పటాన్‌చెరు సమీపంలో చిట్కుల గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. రాజేంద్రరావు పోలింగ్ ఏజెంటుపై అదే నియోజకవర్గం నుంచి పోటీచేసే ఇండిపెండెంటుఅనుయాయులు దాడిచేసి అయన జీపును నేడువప్పరచారని తెలుస్తున్నది.

అతివాద కమ్యూనిస్టు హత్య

నల్గొండజిల్లానల్కేరుకు నియోజకవర్గంలో పందినపల్లి గ్రామానికి చెందిన అతివాద కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ లక్ష్మీనర్సయ్యపై కొందరు దాడిచేసి నిన్న హత్యచేశారని తెలుస్తున్నది

నర్సంపల్లిలో అగ్ని ప్రమాదం

ముగ్గురు పసిపిల్లల మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15 — అనంతపురం జిల్లా నర్సంపల్లిలో సోమవారం జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో ముగ్గురుపిల్లలు మరణించినట్టు అధికార సమాచారం ద్వారా తెలుస్తున్నది.

మరొక బిడ్డజాడ తెలియడంలేదు. 50 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం పుంటుందని అంచనా.

15 కోట్ల 20 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి

ఐదవ ప్రణాళికలో 1964-65 ప్రతిపదికగా 14.3 శాతం పెంచాల్సిఉంటుందనిఅంచనా

బొంబాయి, ఫిబ్రవరి 15—

అయిదవ ప్రణాళికాంతానికి భారతదేశానికి 15 కోట్ల 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అవసరంవుంటాయని రిజర్వుబ్యాంక్ బులిటిన్‌లో ప్రచురితమైన వ్యాసంలో పేర్కొనబడింది.

1964-65 ప్రతిపదికపై ఆహారధాన్యాల ఉత్పత్తిని 14.3 శాతం పెంచవలసిన ఆవశ్యకత కన్పిస్తున్నది.

1964-65 లో భారతదేశంలో 8 కోట్ల 90లక్షలటన్నుల ఆహారధాన్యాలుపండాయిగత సంవత్సరం దుర్భిక్ష 7 కోట్ల 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలే పండాయి. ఈ సంవత్సరం 8 కోట్లటన్నులు, లేక 8 కోట్ల 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండగలవని భావిస్తున్నారు. అయిదవ ప్రణాళికాంతానికి అవసరమైన ఆహారధాన్యాల ఉత్పత్తిని అందుకొనడానికి తీవ్రంగా కృషిచేయవలసి ఉంటుంది.

ఐదవ ప్రణాళికాంతానికి అవసరమయ్యే 15 కోట్ల 20 లక్షల టన్నులలో 10 కోట్ల 70 లక్షల టన్నులు ప్రజాసేకానికి, మిగతాది విత్తనాలకు, ఇతర అవసరాలు జరిగే నష్టాన్ని భర్తీ చేసుకొనడానికి ఉపయోగపడతాయి. 1964-65 ఉత్పత్తి ప్రతిపదికపై 14.3 శాతంకాని లేక సాలీనా ఐదు శాతం చొప్పునకాని ఉత్పత్తిని పెంచుకుంటూ పోవాలి. అప్పుడుకాని ఐదవ ప్రణాళికాంతం లక్ష్యానికి చేరుకోము.

జనాభా పెరుగుతూ ఉండడమేకాక ఉన్న ప్రజలకు బాలినంత ఆహారం లేకపోవడం వల్లనే ఆహార ధాన్యాల అవసరం దినదినం పెరుగుతూ ఉన్నది.

1959-60లో పట్టణాల జనాభాలో పదింట ఒక భాగం గ్రామీణ జనాభాలో ఐదింట రెండు వంతులు తగినంతగా ఆహారాన్ని తినింపగలుగలేదు. దేశం మొత్తం జనాభాలో మూడింట ఒక వంతు పోషకాహారాన్ని కలిగి లేకపోతే పన దేశంలో ఆకలి బాధ ఎంతగా వున్నదో గ్రహింపవచ్

క్రీడాభిరామం

అమెరికా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్:

రెండవ రౌండు మ్యాచ్‌లో ప్రేమ్‌జిత్ లాల్ ఘనవిజయం

బాల్టిమోర్ (మేరీలాండ్) ఫిబ్రవరి 16—

ఇక్కడ మొన్న జరిగిన అమెరికా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ రెండవ రౌండ్‌లో ఇండియా ఆటగాడు ప్రేమజిత్‌లాల్ అమెరికా ఆటగాడు ఛానీ స్టీల్‌పై గెలుపొందాడు

పురుషుల సింగిల్స్‌లో ప్రేమజిత్‌లాల్‌కు ఈ విజయం 6-4, 6-4 స్కోరుతో లభించింది.

టోర్నమెంట్స్‌లో జరిగిన ఇతర పోటీల ఫలితాలు:—

పురుషుల సింగిల్స్: (మొదటి రౌండు): ఫ్రాన్సిస్ ఏసరెల్ (పూర్టోరికో) 4-6, 6-4, 6-4 స్టార్లతో డేనియల్‌కాంట్ (ఫ్రాన్సు)ను ఓడించారు. క్లిఫ్ డ్రిస్టేల్ (దక్షిణ ఆఫ్రికా) లెన్‌స్కాన్ (అమెరికా) పై 6-3, 6-1 స్కోర్లతో గెలుపొందారు.

ఫ్రెండ్స్ XI జట్టు విజయం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10— ఎమ్. ఎమ్. పి. స్కూల్‌గ్రౌండ్సులో ఆదివారంనాడు జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో ఫ్రెండ్స్ XI జట్టు గవర్నమెంట్ పాలిటెక్నిక్ XI జట్టును నాలుగు వికెట్లతో ఓడించింది.

గుంటూరు క్రికెట్

స్టార్ క్లబ్‌పై గుంటూరు జట్టు ఓటమి

గుంటూరు, ఫిబ్రవరి 16—ఇక్కడ విన జరిగిన గోవరాజు ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటులో స్టార్ క్రికెట్ క్లబ్ గుంటూరు క్రికెట్ క్లబ్‌పై ఆరు వికెట్లతో గెలుపొందింది.

గుంటూరు క్రికెట్ క్లబ్ టాస్‌ను గెలుచుకొన్నందున మొదట బ్యాటింగ్‌ప్రారంభించి. 24-1 ఓవర్లలో 62 పరుగులను సాధించింది. స్టార్ క్రికెట్ క్లబ్‌లోని ఎన్. మురళి ఒక్కడు మాత్రమే అత్యంత విశ్వాసంతో బ్యాట్ చేశాడు.

స్కోరు వివరం: గుంటూరు క్రికెట్ క్లబ్ 62. (ఎన్. మురళి 21, ముస్తాక్ అయిదు వికెట్లకు 17, జి శ్రీనివాసరావు రెండు వికెట్లకు తొమ్మిది.

స్టార్ క్రికెట్ క్లబ్: నాలుగు వికెట్లకు 64 పరుగులను చేసింది. (చెన్నయ్య రెండు వికెట్లకు 12 పరుగులు).

మధ్యప్రదేశ్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి కృష్ణన్ అంగీకారం

ఇందోర్, ఫిబ్రవరి 16— ఇక్కడ 18, 19 తేదీలలో జరుగనున్న మధ్యప్రదేశ్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పాల్గొనడానికి రామనాథన్ కృష్ణన్, జైదీప్ ముఖర్జీలు అంగీకరించారు.

మధ్యప్రదేశ్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కెప్టెన్ హెచ్.సి. ధండా ఈ విషయాన్ని ప్రకటించారు.

కార్ల్‌మైకేల్ (ఆస్ట్రేలియా) లార్డ్ ఓలాండర్ (సీడన్). ఈజెల్ బ్రోయిర్ (పశ్చిమ జర్మనీ), హెగ్లబె (ఇథియోపియా)లు కూడా ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే నిమిత్తం ఇందోర్ చేరుకున్నారని కెప్టెన్ ధండా నిన్న పత్రికలవారికి తెలియజేశారు.

రవాన్, శ్యామ్ మినోత్రా, ఇ ల రాం, నరన్‌సింగ్‌లాల్, ఎ. సి. ఖాన్, ఎస్. ఎ. మీనన్, ఎ. రంగ్డే ప్రభృతులు కూడా ఈ గేమ్స్‌లో పాల్గొంటున్నట్టు ఆయన చెప్పారు.

మనీలాలో ఆసియా స్విమ్మింగ్ టోర్నమెంట్

మనీలా, ఫిబ్రవరి 16— అమెచ్యూర్ స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఆసియా ఆధ్వర్యాన స్విమ్మింగ్ టోర్నమెంట్ వచ్చే మే నెలలో ఇక్కడ జరుగుతాయని ప్రకటించబడింది.

జపాన్, సింగపూరు, థాయ్‌లాండ్, మలేసియా, తైవాన్, దక్షిణ కొరియా, హాంగ్‌కాంగ్, ఇస్రాయెల్, ఇరాన్, ఫిలిప్పీన్స్ దేశాలనుంచి ఈతగాళ్లను ఈ పోటీలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

మే నెల 21 నుంచి 27వ తేదీవరకు ఈ టోర్నమెంట్స్ నిర్వహించబడతాయి.

పుత్తూరువద్ద బస్సు దీకొనగా ఉపాధ్యాయునికి గాయాలు

తిరుపతికి, ఫిబ్రవరి 16— ఈ నెల 13వ తేదీన ఆర్. టి. సి. బస్సు మద్రాసు నుంచి తిరుపతికివస్తూ నారాయణవనం-పుత్తూరుకు మధ్య సైకిల్‌పై వెడుతున్న శ్రీ వరదేశ్ మొదలి అనే పుత్తూరుకు చెందిన ఉపాధ్యాయుని దీకొన్నది. అయన తీవ్రంగా గాయపడ్డారు. ద్రయివరు ఆయనను బస్సులో తీసుకువచ్చి పుత్తూరు ఆసుపత్రిలో చేర్చారు. ప్రథమ చికిత్స పిదప తిరుపతి జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు.

గుడ్ ఇయర్ టైర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇండియా సందర్శన

కలకత్తా, ఫిబ్రవరి 16—గుడ్ ఇయర్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్, బోర్డు డైరెక్టర్ శ్రీ రస్సెల్ డీ యంగ్ ఫిబ్రవరి 24వ తేదీన బొంబాయి చేరుకుంటారు. ఆయన ఇండియాలో వుండే కొద్ది రోజులలో గుడ్ ఇయర్ ఇండియా టైరు ఫ్యాక్టరీలు వున్న కలకత్తా, ఢిల్లీ, బల్లాబ్‌ఘర్‌లను సందర్శిస్తారు

ప్రపంచంలోని పెద్ద రబ్బర్ కంపెనీకి చెందిన ఉన్నత పదవికి శ్రీ డీ యంగ్ 1964 ఏప్రిల్ అరవ తేదీన ఎన్నికయ్యారు. 1932వ సంవత్సరంలో ఆక్రాన్ యూనివర్శిటీ ద్వారా గుడ్ ఇయర్ కంపెనీలో చేరారు తరువాత టైరు ఇన్‌స్పెక్టర్, సూపర్‌వైజర్‌గా పనిచేశారు.

1947లో గుడ్ ఇయర్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ ఉపాధ్యక్షులుగా ఈయన నియమింపబడినారు. 1958లో శ్రీ డీయంగ్‌ను గుడ్ ఇయర్ కొమ్మిదవ ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు, 1960లో యంగ్ స్టోన్ అండ్ ట్యూబ్ కంపెనీ డైరెక్టర్ బోర్డుకు ఎన్నికై 1966లో కన్నెక్టికట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అయ్యారు.

అస్వస్థతవల్ల ఓటు వేయలేకపోయిన కామరాజ్

మద్రాసు, ఫిబ్రవరి 16— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఈ ఎన్నికలలో తన ఓటుహక్కును వినియోగించుకొనలేదు.

ఆయన స్వంత నియోజకవర్గమైన విరుదునగర్‌లో నిన్న పోలింగ్ జరిగింది. కామరాజ్ అక్కడే ఓటరుగా వున్నారు.

కామరాజ్ ఇటీవల కారు ప్రమాదానికి గురై కదలకుండా మద్రాసులోనే వుండిపోయినందున తన నియోజకవర్గానికి వెళ్ళలేక పోయారు.

పోలింగ్ కేంద్రం నుంచి బ్యాలెట్‌పెట్టె చోరీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— పాట్నా దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రంలో నిన్న ఓటింగ్ ప్రారంభంకావడానికి ముందుగా గుర్తు తెలియని వ్యక్తి ఒకడు ప్రవేశించి, బ్యాలెట్ పెట్టెను ఎత్తుకొని పారిపోయాడు.

బ్యాలెట్ పెట్టె పంగతిగాని, దానిని ఎత్తుకొనిపోయిన వ్యక్తి జాడగాని తెలియలేదు.

అయితే మరొక కొత్త పెట్టెను పెట్టి పోలింగ్ అనుకొన్న ప్రకారం జరిగినట్టు ఎలెక్షన్ కమిషన్‌కు చెందిన ఒక ప్రతినిధి తెలియజేశారు.

ఏడు ఓట్లుగల పోలింగ్ కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— ఈ జనరల్ ఎన్నికలలో మొత్తం దేశమంతటిలోను చిన్న పోలింగ్ కేంద్రం నికోబార్ దీవులలోని చింగెన్సులో ఏర్పాటైనది.

అక్కడ ఏడుగురు మాత్రమే ఓటర్లు వున్నారు.

నికోబార్ దీవిలో 18 వ తేదీ శనివారంనాడు పోలింగ్ జరుగనున్నది.

జైపూర్‌లో ఓటర్లకు బాలల తోడ్పాటు

జైపూర్, ఫిబ్రవరి 16— జైపూర్‌లో బాలలు నేడు పోలింగ్ జరుగుతున్న కేంద్రాలలో ఓటర్లకు బాగా తోడ్పడుతున్నారు.

వివిధ రాజకీయపక్షాల బ్యాడ్జీలు ధరించిన వందలాది బాలలు, ఓటర్లకు జాబితాలో వారి పేర్లు కనుగొనడంతో తోడ్పడుతున్నారు. మహిళలకు సరియైన పోలింగ్ కేంద్రాలను తీసుకొని వెళ్ళడానికి వారు తోడ్పడుతున్నారు.

పోస్టుద్వారా ఓటు వేయాలని చాగ్లా సంకల్పం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16— తన ఓటును పోస్టు ద్వారా వినియోగించుకొనడానికి అనుమతించవలసిందని విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా కోరారు.

ఆయన మహారాష్ట్రలోని కొలాబా నియోజకవర్గంలో ఓటరు.

అక్కడ పోలింగ్ జరిగే 18వ తేదీన ఆయన ఢిల్లీలో వుండాలి కనుక బొంబాయి వెళ్ళాలరని తెలుస్తున్నది.

కోనసీమ ప్రాంతంలో ప్రశాంతంగా పోలింగ్

అమలాపురం నియోజకవర్గంలో మొత్తం 60 శాతం ఓటర్లు ఓటు చేసినట్టు వార్త

మహబూబ్ నగర్ జిల్లాలో వోటింగ్ వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం, ఫిబ్రవరి 16 —

కోనసీమ ప్రాంతంలో నిన్న పోలింగ్ ప్రశాంతంగా పరిసమాప్తమయింది

అమలాపురం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 60 శాతం మంది ఓటు చేశారు

కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఓట్ల పోలింగ్ జరిగినట్లు తెలుస్తున్నది. ఆ నియోజకవర్గంలో 80 శాతం ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. చెయ్యేరులో 70-75 శాతం మధ్య, రాజోలులో 60-65 శాతం మధ్య ఓట్లు పోలింగ్ జరిగింది.

నగరం, అంబాజీపేట, షెడ్యూలు కులాల నియోజకవర్గాలలో ఓటర్లు చాలా తక్కువగా పోలింగ్‌కు వచ్చినట్టు తెలుస్తున్నది. మొత్తం 50 శాతం ఓటర్లు మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు. అయితే స్త్రీ ఓటర్లు మాత్రం అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఒంగోలులో

ఒంగోలు, ఫిబ్రవరి 16—ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాలగు దాఎట్ల, చీరాల, ఒంగోలు, పొన్నూరులలో పోలింగ్ చాలా ముమ్మరంగా సాగింది. కాని గ్రామీణప్రాంతాలలోమాత్రం ఓటింగ్ చాలా మందకొడిగా వున్నది.

కర్నూలులో

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య పోటీచేస్తున్న కర్నూలు నియోజకవర్గంలో ఓట్ల పోలింగ్ చాలా ముమ్మరంగా జరిగింది మొత్తం 80 శాతం ఓట్లుపోలింగ్ జరిగినట్టు భావిస్తున్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో పోలింగ్ కొంచెం మందకొడిగానే జరిగింది. అయితే గుంటూరు, కృష్ణ పశ్చిమ గోదావరి మున్నగు కోస్తా జిల్లాలలో మొత్తం 80 శాతం ఓట్లు పోలింగ్ జరిగినట్టు తెలుస్తున్నది.

వెల్తూరులో 95 శాతం ఓట్ల పోలింగ్

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం నియోజకవర్గంలోని వెల్తూరు గ్రామంలో నిన్న 95 శాతం ఓట్ల పోలింగ్ అయినట్టు నే దీక్షితకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఎక్కువఓట్లు పోలింగ్‌జరిగిన గ్రామాలలో వెల్తూరు గ్రామం ప్రథమస్థానం అని చీఫ్ ఎలెక్టొరల్ ఆఫీసర్ శ్రీ గ్రావల్‌కుమార్ నేడు పత్రికలవారికి తెలియజేశారు.

రాష్ట్రంలోని 110 నియోజకవర్గాలలో మొత్తంమీద నిన్న పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్టు ఆయన చెప్పారు.

విశాఖపట్నం

విశాఖపట్నం, ఫిబ్రవరి 16— విశాఖపట్నం జిల్లాలోని 18 అసెంబ్లీ నియోజకవర్గాలలోను నిన్న నాలుగునియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది.

అవి చింతపల్లి, పాడేరు (షెడ్యూల్డు) గజపతినగరం, భోగాపురం నియోజకవర్గాలు.

నిన్న మధ్యాహ్నం వరకు దాదాపు అన్ని చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది.మధ్యాహ్నం నుంచి కొంత చురుకుగానే జరిగింది.

గిరిజన ప్రాంతాలలో పోలింగ్ మొత్తం మీద మందకొడిగానే వుంది.

చింతపల్లి నియోజకవర్గంలో హెచ్చు సంఖ్యలో ఓట్లు పోల్ అయినట్టు తెలియవచ్చింది.

నల్గొండ

నల్గొండ జిల్లాలోని అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలలో నిన్న పోలింగ్ జరిగింది.

పోలింగ్ ముమ్మరంగా వున్నట్టు, పురుషులకంటె స్త్రీలు హెచ్చుగా పాల్గొన్నట్టు వార్తలు అందినవి.

బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా వున్నవి. అవాంఛనీయ సంఘటన లేవీ లేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

స్త్రీలకోసం ఏర్పాటైన హెచ్చు పోలింగ్ కేంద్రాలలో స్త్రీలే పోలింగ్ ఆఫీసర్లుగా వున్నారు.

భువనగిరి పట్టణంలోని 12 కేంద్రాలలోను స్త్రీలే ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించారు.

బోనేపల్లి గ్రామంలో 95 సంవత్సరాల వృద్ధ వనిత ఓటుచేయడానికివచ్చి తాను గత ఎన్నికలలో ఓటుచేసిన పార్టీకే ఈసారి కూడా ఓటుచేయ దలచుకొన్నానని చెప్పింది. అభ్యర్థులు మారినా పార్టీ విధానాలు మారలేదని ఆమె అన్నది.

దేవీనగర్‌కు చెందిన 85 ఏళ్ళ వృద్ధుడు తాను గత ఎన్నికలలో ఒక పార్టీ అభ్యర్థికి ఓటుచేశానని, దానివల్ల ప్రయోజనం కనిపించలేదని, ఈసారి తాను ఓటు వేసే అభ్యర్థి మంత్రి కాగలడని అన్నాడు.

ఒకయువకుడు తానెవరికి ఓటుచేయాలో ఇంకా నిర్ణయించుకొనలేదని, పోలింగ్ కేంద్రంలో అడుగుపెట్టాకనే నిర్ణయించుకుంటానని అన్నాడు.

ఖమ్మంలో ప్రశాంతంగా పోలింగ్

ఖమ్మం, ఫిబ్రవరి 15— ఖమ్మంలో నిన్న ప్రశాంతంగా పోలింగ్ జరిగినది. మధ్యాహ్నానికి 50 శాతం ఓట్లు పోలయ్యాయి

గుట్టాల బజార్ కూచివల్లాక జిల్లా పరిషత్తు పోలింగుబూతులో 80 శాతం వరకు ఓట్లు పోలయ్యాయి. ఈ ప్రాంతాలలో కార్మిక ప్రజలు అధిక సంఖ్యలో వున్నారు.

గుట్టాల బజార్, కూచివల్లాకలలో 15 మంది అంధులు పోలింగు ఆఫీసర్ల సహాయంతో ఓటు చేశారు.

పురుషులకంటె స్త్రీలు ఓటింగులో అధిక ఆసక్తి కనబరచినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

మహబూబాబాద్

మహబూబాబాద్, దోర్నకల్ నియోజకవర్గాలలో నిన్న ఉదయం పోలింగ్ మందకొడిగా వున్నది. మధ్యాహ్నం కొంతచురుకుగానే పోలింగ్ సాగింది.

దోర్నకల్ నియోజకవర్గంలో పెక్కుమంది లంబాడీలు వచ్చి ఓటు చేశారు.

పాల్వంచలో 70 శాతం పోలింగ్

కొత్తగూడెం, ఫిబ్రవరి 16— నిన్న ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పాల్వంచ నియోజకవర్గంలో పోలింగు చాలా చురుకుగా జరిగింది.

మొత్తంమీద 60 నుంచి 70 శాతం వరకు ఓట్లు పోలయ్యాయి.

శ్రీ బలరాజ్ మధోక్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— అఖిలభారత జనసంఘ అధ్యక్షులు ప్రొఫెసర్ బల్‌రాజ్ మధోక్ ప్రధాని నియోజకవర్గంలోను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి నియోజకవర్గంలోను పనిచేయడానికి మూడు వేల పోలీసు సిబ్బంది వినియోగింపబడినారని ఆరోపించారు.

ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 16

ధాన్యం	
అక్కుమ్మ	31-1.
నెంబర్లు	37-18
బియ్యం	
అక్కుమ్మ	65-32
నెంబర్లు	78-92
అపరాలు	
కందులు	92-00
మినుములు	140-00
పెసలు	120-00
శనగలు	145-00
వేరుశనగకాయ	152-17
వేరుశనగపప్పు	213-75
వేరుశనగనూనె	459-40
బులియన్ మార్కెట్	
వెండి 1 కిలోగ్రాము	360-00
„ 10 గ్రాములు	3-70
మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)	
మద్రాసు, ఫిబ్రవరి 16—	
వేరుశనగ నూనె	460-0
వేరుశనగ పిండి	50 00
వేరుశనగ పప్పు	173-00
ఆముదం నూనె	260-00
కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో కొత్త	410-00
పాతవి	130-00
పాలకొల్లులో కొత్తవి	370-00
పాతవి	300-00
అమలాపురంలో కొత్తవి	350-00
పాతవి	300-00
హైదరాబాద్ ధరవరలు	
హైదరాబాద్, ఫిబ్రవరి 16—	
శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్: నెం. 48880).	
[ధరలు 100 కె. జి. లకు]	
వమపు	125-00 132-00
కందులు	110-00 112-00
ఎర్ర కందులు	90-00 92-00
పెసలు	120-00 125-00
మినుములు	140-00 145-00
శనగలు	135-00 140-00
నల్ల ఉలవలు	62-00 63-00
నెల్లూరు	95-00 110-00
కైపులు	55-00 56-00
మిర్చి	250-00 325-00
చింతపండు	135-00 240-00
ఉల్లిగడ్డలు	34-00 45-00
తమలపాకులు	116-00 119-00
నువ్వులు [తెల్లవి]	200-00 250-00
వ్రత్తిగింజలు	73-00 80-00
పెద్ద కంటివప్పు	132-00 135-00
చిన్న కంటివప్పు	115-00 117-00
పిరిశనగపప్పు	116-00 119-00
ధనియాలు	190-00 230-00
ఇలాతికాయ	80-00 130-00
ఇలాతి పలుకులు [పెద్దవి]	250-00 252-00
ఇలాతి పలుకులు [చిన్నవి]	175-00 181-00
ఆముదాలు	140-00 145-00
మిరపపప్పు	190-00 —
పెసరపప్పు	182-00 185-00
మంచిగూనె	44-35 46-00

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టితో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలూ గ్యారంటీగల ఇపాన్ తయారీ. ప్రపంచంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2-00 అదనం. తోలుతోను ఉచితం. వి. పి. పి. కి రాయండి. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

వీగల్ ఇంజన్లు

అత్యుత్తమ శక్తితో మూడు నైజులలో చిన్న ఇంజన్లు

2 హెచ్. పి. 4 హెచ్. పి. & 7 హెచ్. పి

ప్రతి అవసరానికి మరియూ

తక్కువ బరువుగల ఇంజన్

76 సిసి-3 హెచ్.పి 3500 ఆర్.పి.ఎం.

నాప్‌శాక్ స్ప్రేయర్స్

తయారు చేయువారు

వీగల్ ఇంజన్స్ & ఇంజనీరింగ్ లిమిటెడ్

31 చిత్తరంజన్ ఎవిన్యూ, కలకత్తా—12.

డీలర్ M/S ఆర్ ఆర్. ఏజన్సీస్. ఏలూరు రోడ్డు. జయవాడ-2.



విశాలాంధ్ర ప్రేక్షక మహాశయులకు

విజ్ఞప్తి

నిన్నటి పత్రికలలో

మధు పిక్చర్స్

ఇద్దరు మొనగాళ్లు

చిత్రం రేపే విడుదల అని ప్రకటించబడింది కాని దయ్యద్భక్తి సరఫరాలో ఇంకనూ యేర్పడుచున్న అంతరాయముల కారణముగా

ఇద్దరు మొనగాళ్లు చిత్రం విడుదల తేదీ వాయిదా వేయబడినది

మీరు దీనిని సహృదయంతో స్వీకరించ ప్రార్థన

ఇట్లు,

విజయవాడ, 17—2—67.

మధు పిక్చర్స్

నవయుగ పిలింస్

శ్రేష్ఠమైన పొగాకు,

శ్రేష్ఠమైన రుచి

చార్మినార్ యొక్క విలువైన,

ముదురు గోధుమ రంగు పొగాకు కోసం చూడండి

పక్కచిమపొగాన .... అద్వితీయమైనదిగా. ప్రత్యేకమైనది. మూడుపొర్లు పక్వముచేయ బడినది అయిన పొగాకు వాటిని చార్మినార్ కలుపుతున్నాయి. అవి దానికి భారతదేశములో నూరు కోట్లు అమ్మకమయ్యే మొట్టమొదటి సిగరెట్లుగాను... మరియు ప్రపంచమంతటా అత్యధికముగా అమ్మకమయ్యే సిగరెట్లలో ఒకటిగా చేశాయి!

అద్వితీయమైనది చార్మినార్
-ఇండియాలో ఘనతవహించిన సిగరెట్

వజీర్ సుల్తాన్ తయారీ

పోట్లాటకు అవసరమైన ఆశక్తికి, పటుత్వమునకు, నిలకడకు సాటిలేనిది—

కోకోమాల్టిన్

శక్తిని, పుష్టిని యిచ్చే ఆదర్శ ఆహార పానీయము

ఇందులో నిండు మీగడ పాలు, కోకో, మేలు జాతి బార్లీ మాల్ట్, మరియు గ్లూకోస్ మరియు విలువైన విటమినులు నేర్పులో కలుపబడినందున కోకోమాల్టిన్ మీకు అన్ని—అంటే కండరములు, బలమైనబొమికలు పెంచుటకు, జవసత్వములు వృద్ధి చేయుటకు కావలసిన ప్రొటీన్స్, కార్బొహైడ్రేట్స్ ఖనిజ లవణములను ఇస్తుంది. ఆరోగ్యంగావున్నా, జబ్బుగావున్నా, వయసులోనివారికి, ముసలివారికి, పుష్టినిచ్చే ఆదర్శ పానీయం. కోకోమాల్టిన్ అలసిన నరములకు బలమునిస్తూ రాత్రుల్లో నిద్రకు ముందు పుచ్చుకొంటే గాఢ నిద్ర పోవచ్చు.

కోకోమాల్టిన్ లాబొరేటరీస్

ప్రొ॥ ఫ్రెడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 46, పూసారోడ్డు, న్యూఢిల్లీ-5. ఫోన్: 52835

TL-NP-39

ఏరియా సేల్స్ ఆఫీస్: 142A/19, పెండర్‌గాస్ట్‌రోడ్డు, సికిందరాబాదు, ఫోన్: 73491

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2.
Editor: Maria Venkateswara Rao